RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and register.

News from the Unreached

AMS NEWS

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 9247698676

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 | సంచిక :160 | హైదరాబాద్ | సోమవారం, జూలై 21, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



# బోనాలు అంటేనే తెలంగాణ సంస్కృతి

- దేవాలయాల అభివృద్ధికి 1,290 కోట్లు
- లాల్ దర్వాజా బోనాల ఉత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ :బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి. ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకందరికీ తెలిసిందే. గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికింద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న సింహవాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలను జరుగుతున్నాయి. అత్యంత ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొనసాగడం ఆనందదాయకం. ఈ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగింది. హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం 20 కోట్ల రూపాయల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగింది. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారు. ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోంది



నిర్వహిస్తోంది. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈరోజు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలని క్షేమంగా సుభిక్షంగా చూడాలని, ఈ సమాజాన్ని, మీ భక్తులని, విశ్వ మానవాళిని నీ చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది. లాల్ దర్వాజాలో వెలసిన సింహవాహిని మహంకాళి అమ్మవారి చల్లని చూపులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరికీ తరపున అమ్మవారిని కోరుకోవడం జరిగింది.

ఈ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్న విషయాన్ని ఉపముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో మహంకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు.

# బోనాలు జయప్రదం

## అధికారులకు సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్ : చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అన్నారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మికత ఉట్టిపడిందన్నారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా

# రాహుల్ సిప్లిగంజ్ కు కోటి రూపాయల నజరానా

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రాహుల్ సిప్లిగంజ్ కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్ ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆమేరకు ఇవాళ పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సినీ నటుడు దుల్కర్ సల్మాన్, సినీ నిర్మాత స్వప్న దత్, తదితరులు.



హైదరాబాద్ ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

# సల్లూరు మల్లేష్ ను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

- కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలి
- మృతుడి కుటుంబాన్ని పరామార్శించిన కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంకు చెందిన దళిత యువకుడు సల్లూరి మల్లేష్ ను అతి కిరాతకంగా హత్య చేసిన ఆధిపత్య కులాలకు చెందిన నిందితులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామంలో ఆధిపత్య కులాల చేతులో హత్యకు గురైన సల్లూరి మల్లేశం కుటుంబాన్ని కెవిపిఎస్ రాష్ట్ర బృందం పరామర్శించింది. ఆ కుటుంబ సభ్యులను హత్యాపూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిప్పారపు సురేష్ మాట్లాడుతూ సల్లూరి మల్లేష్ ఉన్నత కులానికి చెందిన అమ్మాయి దళిత కుటుంబానికి చెందిన యువకుడు పెళ్లి చేసుకుంటున్నారని ఓర్వలేకనే అధిపతి కులానికి చెందిన అమ్మాయి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు అతి కిరాతకంగా మాటు వేసి అతి క్రూరంగా సల్లూరి మల్లేష్ ను చంపారని అన్నారు. తమ బిడ్డ తక్కువ కులం వారిని ప్రేమించిందని పెళ్లి చేసుకుంటారని తమ పరువు పోతుందని సమాజంలో తలెత్తుకోలేమని అహంభావాన్ని అధిపత్యాన్ని ప్రదర్శిస్తూ క్రూరంగా సల్లూరి మల్లేశంను చంపారని అన్నారు. ఇలాంటి కుల దురహంకర హత్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కులాంతర వివాహాలకు ప్రత్యేక చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని



డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళితులపై జరుగుతున్న కుల దురహంకర హత్యలను నిలువరించాలని డిమాండ్ చేశారు. కుల దురాహంకార హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కుటుంబ పోషణకు తక్షణమే ఆర్థిక సహాయం రాష్ట్రప్రభుత్వం ప్రకటించాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం. వ్యవసాయ భూమి. ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సల్లూరి మల్లేష్ ను హత్య చేసిన ప్రతి ఒక్కరిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్ష పడే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.

ఆయన వెంట నాయకులు గంగచారి, మొగిలి, నరేష్,లు హత్యకు గురైన చల్లూరు మల్లేష్ తల్లిదండ్రులు చల్లూరి భూదమ్మ, రాజయ్య తదితరులు ఉన్నారు.



అలియాబాద్ దర్బార్ మైసమ్మతల్లికి బంగారు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# త్వరలో వికలాంగుల చెంతకు వీరయ్య ప్రోగ్రామ్

## వారి అభివృద్ధి కి మండలం/మునిసిపల్ కో ఆర్డినేటర్ లు

ఆదివారం హైదరాబాద్ ల్లో తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయం లో ఉమ్మడి వరంగల్ జిల్లాలు (హన్మకొండ, ములుగు, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, మహబూబ్ బాద్ )కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం & అనుబంధ వికలాంగుల సంఘాల జిల్లాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు సమావేశం లో ముఖ్య అతిధిగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే వికలాంగుల చెంతకు వీరయ్య అనే ప్రోగ్రామ్ నీ తీసుకుంటున్నాను అని వారం లో 4రోజులు జిల్లాలు లో, మండలాలు లో, గ్రామాల లో వికలాంగుల నీ కలుస్తాను అని వారీ సమస్యలు పరిష్కారించడమే ఏకైక లక్ష్యంగా ఈ ప్రోగ్రామ్ ఉంటుంది అని తెలియజేశారు, ఈ ప్రోగ్రామ్ లో భాగంగా వికలాంగుల కుటుంబాలను కలుస్తాను అని ఆ నాలుగు రోజులు గ్రామాల్లో వికలాంగుల ఇండ్లలోనే నిద్రిస్తాను అని, వికలాంగుల సమస్యలు ను



ఆయా అధికారులు దృష్టికి, స్థానిక MLA లు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలియ జేశారు. రాబోయే మూడున్నర సంవత్సరాలు వికలాంగుల సంక్షేమ అభివృద్ధి సంవత్సరాలు గా చరిత్ర లో లిఖించ బడతాయి అని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యలో,ఉద్యోగాలు లో రిజర్వేషన్ లు ఇచ్చాం అని, వికలాంగుల సమగ్రాభివృద్ధి కోరకు వ్యక్తిగత రుణాలు ఇస్తున్నామని, నిరుద్యోగ వికలాంగుల కోరకు రాజీవ్ యువ వికాసం లో 5% రిజర్వేషన్ నీ, ఇందిరమ్మ ఇండ్లలో 5%రిజర్వేషన్ నీ ఇచ్చామని,వికలాంగుల కుటుంబాల ఆర్థిక స్థిరత్వమే లక్ష్యంగా గ్రామానికో వికలాంగుల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ చేయబోతున్నాం అని ఇలా అనేక సంక్షేమ పథకాలు వికలాంగుల కోసం చేస్తున్నాము అని ఇవన్నీ అమలు చేస్తూనే గ్రామ గ్రామాన వీటి నీ సమర్ధవంతంగా అమలు చేయడం కోరకు, చివరి లబ్ది దారుడి వరకు వికలాంగుల సంక్షేమ ము అందించడం కోరకు మండలం /మునిసిపాలిటీ కి 10మంది వికలాంగుల ను మండల /మునిసిపాలిటీ కో ఆర్డినేటర్ లుగా వికలాంగుల ను దాదాపు 8000 వేల మందిని కో ఆర్డినేటర్ లుగా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం తరుపున నియమిస్తాను అని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో అంగోతు వీరన్న నాయక్, బోట్ల సురేష్, అజీమ్, ప్రశాంత్, పూజారి మాణిక్యము, చక్రపాణి, శంకర్ నాయక్, మేకల సమ్మయ్య, బోట్ల సుమతీ, గై సతీష్, యాకుబ్, అసద్,బత్తిని రాజు,ఐలేష్ తో పాటు 30 మంది ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం

- ఈ సమావేశంలో ఎనిమిది బిల్లులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్న కేంద్రం
- జూలై 21 నుంచి మొదలై ఆగస్టు 21 వరకు సాగనున్న సమావేశాల

న్యూ డిల్లీ జూలై 20 : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. పార్లమెంట్ హౌస్ మెయిన్ కమిటీ గదిలో ఉదయం 11 గంటలకు కేంద్రమంత్రి జేపీ నడ్డా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా నిర్వహించే విషయంపై ప్రభుత్వం అన్ని పార్టీలతో చర్చించింది. సమావేశంలో కేంద్రం ఎనిమిది బిల్లులను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. ఈ సమవేశంలో ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజుజు, సహాయమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కేంద్రం తరఫున పాల్గొన్నారు. కాంగ్రెస్ తరఫున గౌరవ్ గొగోయ్, జైరాం రమేశ్, ఎన్సీపీ తరఫున శరద్ పవార్, సుప్రియా సులే, డీఎంకే తరఫున టీఆర్ బాలు, ఆర్పీఐ తరఫున కేంద్రమంత్రి రాందాస్ అథవాలే ఈ సమావేశానికి హాజరయ్యారు. వర్షాకాల సమావేశంలో జూలై 21 నుంచి మొదలై ఆగస్టు 21 వరకు సాగనున్నాయి. ఆగస్టు 12 నుంచి 18 వరకు సభా కార్యకలాపాలు జరుగవు.ఇదిలా ఉండగా.. అఖిలపక్ష సమావేశంలో కేంద్రాన్ని మూడు ప్రశ్నలు అడిగిందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. ఈ సారి ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ ద్వారా దేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతారని తాము ఆశిస్తున్నామని తెలిపింది. ప్రభుత్వం తన అంశాలన్ని ముందుకు తీసుకురావాల్సిన అనేక కీలకమైన అంశాలు ఉన్నాయన్నారు. పహల్గామ్, దానిపై లెఫ్టినెంట్ గవర్నర్ ఇచ్చిన ప్రకటక తీవ్రమైందన్నారు. చాలా సమయం గడిచిపోయిందని.. ఈ సారి ప్రభుత్వం దీనిపై పార్లమెంట్లో కేంద్రం వైఖరి స్పష్టంగా తెలుపాలని డిమాండ్ చేశారు. రెండో అంశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన అని తెలిపారు. భారత్ గౌరవాన్ని, మన సైన్యం ధైర్యాన్ని ప్రశ్నించే లక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని.. దీనిపై ప్రధాని మాత్రమే సమాధానం చెప్పగలరన్నారు. మూడో అంశం ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిందని చెప్పారు.రాబోయే రాష్ట్ర ఎన్నికలు, ప్రజాస్వామ్య నిర్మాణంపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయన్నారు. ఈ విషయంలో ప్రధాని సమాధానం ఇవ్వాలన్నారు. అలాగే, రక్షణ, విదేశాంగ విధానంపై మోదీ సభలో ప్రసంగించాలన్నారు. మణిపూర్కు సంబంధించిన అనేక బిల్లులను ప్రభుత్వం తీసుకువస్తోందని, కానీ కొన్ని నెలల్లో మణిపూర్లో శాంతి తిరిగి వస్తుందని ప్రధాని గతంలో చెప్పారన్నారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా అశాంతి కొనసాగుతుందన్నారు. ప్రధానమంత్రి చిన్న దేశాలను సందర్శిస్తుంటారని.. కానీ, ఇప్పటికే దేశంలోని చిన్న రాష్ట్రానికి వెళ్లడం లేదన్నారు. ఆయా అంశాలపై ప్రధాని సభలో తన వైఖరిని స్పష్టం చేస్తారని ఆశిస్తున్నామన్నారు.

అఖిల పక్ష సమావేశానికి హాజరైన తర్వాత, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ అఖిల పక్ష సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న జేపీ నడ్డా అనుమతితో మరో కీలకమైన సమావేశానికి వెళ్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ తరఫున లేవనెత్తిన అంశం ఏమిటంటే.. వాణిజ్య ఒప్పందం పేరుతో కాల్పుల విరమణ ప్రకటించేలా చేశానని ట్రంప్ చెబుతున్నారని.. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. అలాగే, ఢిల్లీలో మురికివాడలను కూల్చివేశారని ఈ అంశంపై సైతం చర్చించాలని కోరామన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణలో టిడిపి కూటమి?

రాజకీయాల్లో ఎప్పుడైనా ఏదైనా సాధ్యమేనన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందే. నిన్న, మొన్నటి వరకూ కారాలు, మిరియాలు నూరి పోసుకున్న వారు తెల్లారే సరికి ఒక్కటై ప్రజలకు షాక్ ఇవ్వడం పరిపాటే. శతృపక్షాలు మిత్రపక్షాలుగా మారిపోవడం, ఘాటైన పదజాలంతో కత్తులు దూసుకున్న వారు సైతం చట్టాపట్టాలేసుకోవడం చూస్తూనే ఉన్నాం. అయ్యో అని ముక్కు మీద వేలేసుకోవడం ప్రజలవంతైతే రాజకీయాల్లో ఇది సహజమేనని నేతలు తేలిగ్గా చెప్పేస్తారు. కొన్ని పార్టీలైతే కలిసి పోటీ చేయడం, కొన్నాళ్ళకు విడిపోవడం ఎన్నికల సమయంలో మళ్లీ కలిసి పోటీ చేయడం జరుగుతూనే ఉంది. కలిసి పోటీ చేసి పెద్ద తప్పే చేశాం అని పైకి చెప్పిన వారే మళ్లీ ఎన్నికల నాటికి ఒక్కటి కావడం చూస్తూనే ఉన్నాం. అలాంటి కోవకు చెందిన పార్టీలే బిజెపి.. టిడిపి. ఎన్.టి. రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ రెండు పార్టీలూ కలవడం, విడిపోవడం జరుగుతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి అధికారంలో ఉన్నాయి. తాజాగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ రెండు కళ్ళ సిద్ధాంతం గురించి మాట్లాడుతున్నారు. తనకు రెండు కళ్ళూ సమానమేనంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణలోనూ కూటమి దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయా? అనే సందేహాలూ రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో కలిసి పోటీ చేసినట్లు తెలంగాణలోనూ కలిసి పోటీ చేసేందుకు ఏ మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్న అంశమూ చర్చనీయాంశమే. ఆంధ్రలో పని చేసిన మూడు పార్టీల యుగళ గీతం తెలంగాణలోనూ పని చేస్తుందా? మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేస్తే అధికార కాంగ్రెస్‌ను, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్‌ఎస్‌ను ఢీ కొట్టడం సాధ్యం కాదు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు ఇంకా సుమారు మూడేళ్ళ సమయం ఉంది కాబట్టి ఇప్పటి నుంచే కూటమి కోసం కసరత్తు చేయడం ఎందుకూ? అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే ఇప్పుడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కలిసి పోటీ చేస్తేనే ఎంత బలంగా ఉన్నాం, ఎక్కడ బలహీనంగా ఉన్నాం, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఇంకా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటీ? అనే అంచనాకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కాగా, కూటమి ఏర్పాటు దిశగా అడుగులు వేసే విషయంలో బిజెపి నేతల్లో భిన్న స్వరాలు లేకపోలేదు. ఆ ఆలోచన చేయాల్సిన అవసరం లేదని, సొంతంగా పోటీ చేస్తేనే బాగుంటుందన్న అభిప్రాయం పలువురు సీనియర్లలో ఉంది. వారికి ఆ అభిప్రాయం ఉండడానికి కారణం ఉంది. గతంలోనూ అంటే 1999 సంవత్సరం ఎన్నికల్లో బిజెపికి దేశ వ్యాప్తంగా కార్గిల్ యుద్ధంతో ప్రభంజనంలా గాలి వీచినా దానిని బిజెపి వాడుకోలేకపోయింది. ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇదే మంచి సమయమని భావించి బిజెపి 'ఢిల్లీ పెద్ద'లతో మంతనాలు జరిపి మిత్రపక్షంగా మారి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. ఆ ఎన్నికల్లో బిజెపికి పొత్తులో భాగంగా 25 సీట్లు ఇస్తే ఆ పార్టీ 12 సీట్లలో అభ్యర్థులను గెలిపించుకున్నది.

ఇప్పుడు తెలంగాణలో బలపడుతున్న సమయంలో మళ్లీ పొత్తు అనో, కూటమిగా జత కడితే బలపడకపోగా బలహీనపడతామేమోనన్న భయం ఒకవైపు, దీంతో కాంగ్రెస్ లేదా టిఆర్‌ఎస్‌కు మేలు జరుగుతుందేమోనన్న అనుమానం మరోవైపు నేతలను కలవరపరుస్తున్నది. ఆ భయానికి, కలవరానికి అర్థం ఉంది. టిడిపితో జత కడితే ఆంధ్ర నాయకత్వం ఉన్న పార్టీలతో కలిసి కూటమిగా ఏర్పడినట్లు అవతలి పార్టీలు , ముఖ్యంగా బిఆర్‌ఎస్ నేతలు 'తెలంగాణపై ఆంధ్ర పెద్దల పెత్తనం' అంటూ సెంటిమెంట్ లేవదీసే అవకాశం ఇచ్చినట్లు అవుతుంది అన్నది వారి అంతర్మథనం. ఒకవేళ కలిసి పోటీ చేయకుండా విడివిడిగా పోటీ చేస్తే మూడు పార్టీలూ నష్టపోతాయన్నది మరో లెక్క. ఇదంతా చర్చ, తర్జనభర్జన ఎందుకూ? స్థానిక సంస్థల ఎన్నికలనే సెమి ఫైనల్స్‌గా భావించి కూటమిగా ఏర్పడి పోటీ చేస్తే ఫలితాలను బట్టి ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల నాటికి ఆలోచన చేయవచ్చున్న భావన ఉంది. కూటమిగా ఏర్పడితే నష్టం అని, ఒంటరిగా పోటీ చేసి ఎనిమిది లోక్‌సభ, ఎనిమిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్నామన్న ధీమా బిజెపి కొంత మందికి ఉన్నా, అధికారాన్ని కైవసం చేసుకోవడానికి ఈ శక్తి సరిపోదన్న భావన లేకపోలేదు. అసలే బిసిల అంశం ప్రధానంగా ముందున్నది.

ఈ సమయంలో బిజెపికి రథసారధిగా బ్రాహ్మణుడైన రామచందర్ రావుకు అప్పగించింది. పొత్తుల విషయంలో బిజెపి జాతీయ నాయకత్వం జోక్యం చేసుకోదని, రాష్ట్రాల్లోని పరిస్థితులకు అనుగుణంగా పొత్తు కుదుర్చుకోవాలన్నది వారి అభిమతం. మహారాష్ట్రలో బిజెపిశివసేన మధ్య పొత్తు ఉన్నా, తెలంగాణలో ఈ రెండు పార్టీల మధ్య పొత్తు లేదు, పైగా శివసేన ఉనికి, ప్రాబల్యం ఏమీ లేదు. ఇక పొత్తుల విషయానికి వస్తే బిజెపి రాష్ట్ర నాయకత్వం చేతుల్లో ఏమీ ఉండదు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తలచుకుంటే ఏకంగా బిజెపి అగ్రనాయకత్వంతో చర్చించి ఒప్పించడం పెద్ద విషయమేమీ కాదు. ఒంటరిగా పోటీ చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకత్వం కోరుకున్నా, అధిష్టానం ఆదేశం శిరోధార్యం. చంద్రబాబు నాయుడు–తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిల మధ్య గురుశిష్యుల బంధం కాబట్టి చంద్రబాబు అంత పెద్ద నిర్ణయం తీసుకుంటారా? అనేది వేచి చూద్దాం.

# జంక్ ఫుడ్‌తో జరజాగ్రత్త డిజిటల్ నరుడా !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పాశ్చాత్య దేశాలు వంటింటికి ఎప్పుడో విడాకులు ఇచ్చాయి. వారి ఇండ్లల్లో జంక్ ఫుడ్స్ దండయాత్ర చేశాయి. ఒక్క పూట కూడా జంక్ ఫుడ్ లేకుండా దినం గడవడం లేదు. 'జంక్' అంటేనే 'చెత్త' అని కదా అర్థం. 1950 తర్వాత మైక్రోబయాలజిస్ట్ మైఖేల్ జాకబాసన్ రూపొందించిన పదం "జంక్ ఫుడ్" నేడు విశ్వవ్యాప్తం అయ్యింది. పెద్ద పెద్ద మాల్స్ నుంచి చిన్న చిన్న పాన్ కొట్ల వరకు అంతటా జంక్ ఫుడ్ ప్యాకెట్ దండలే స్వాగతం పలుకుతున్నాయి. చిన్న, పెద్ద అందరూ తరుచుగా ఏదో ఒక సందర్భంలో జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్ అండ్ ప్యాకెట్ ఫుడ్స్‌ను అమితానందంగా రుచు చూస్తున్నారు పిల్లలు మాత్రం జంక్ ఫుడ్ విషవలయంలో చిక్కినట్లే కనిపిస్తున్నది. జంక్ ఫుడ్‌తో పోతున్న ప్రాణాలు:

మన ఆహారపు అలవాట్లే మన ఆరోగ్యాన్ని శాసిస్తాయి. ఆధునిక వేగవంతమైన జీవనశైలిలో నేటి మానవుడు కొట్టుకుపోతున్నాడు. ఫ్యాషన్ల పేరుతో జంక్ ఫుడ్‌ను లొట్టలేసుకుంటూ ఆరగిస్తున్నాడు, ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నాడు. నేటి డిజిటల్ నరుడు జంక్, ఫాస్ట్ ఫుడ్స్‌కు బానిస అయిపోయి తమ తమ ఆరో గ్యతయాలను గాలికి వదిలేస్తున్నాడు. జంక్, ఫాస్ట్ ఫుడ్స్‌కు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, జంక్ ఫుడ్ పట్ల జనాల్లో అవగాహన కల్పించవలసిన అగత్యం ఏర్పడిందని గమనించిన అంచర్జాతీయ సమాజం ప్రతి ఏట 21 జూలై రోజున "జాతీయ జంక్ ఫుడ్ వ్యతిరేక దినం (నేషనల్ జంక్ ఫుడ్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. సాలీనా సగటున పొగాకు దురలవాట్లతో 8 మిలియన్ల ప్రజలు మరణిస్తే, జంక్ ఫుడ్ అతిగా తీసుకోవడం వల్ల 11 మిలియన్ల ప్రజలు మరణిస్తున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. 70 ఏండ్లు పైబడిన వృద్ధుల్లో సహితం 22 శాతం మరకలు జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల జరిగినట్లు స్పష్టం అవుతోంది.

జంక్ ఫుడ్ అనగా ఏమిటి ? వాటి దుష్ప్రభావాలు ఏమి ?

అధిక కొవ్వులు, చక్కెరలు, ఉప్పు, క్యాలరీలతో పాటు అతి తక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను జంక్ అండ్ ఫాస్ట్ ఫుడ్ అని నిర్వచిస్తారు. తొలుత అమెరికాలో కాలుమోపిన జంక్ ఫుడ్ సంస్కృతి నేడు విశ్వవ్యాప్తం అయ్యింది. పెద్ద పెద్ద మాల్స్‌లో జంక్, ఫాస్ట్, ప్రాసెస్డ్, ప్యాకేజ్డ్, బేకరీ, ఫ్రోజెన్ ఫుడ్స్ వినియోగదారులకు నోరూరిస్తూ, వారిని బుట్టలో వేసుకుంటున్నాయి. డిజిటన్ నరులు ప్రయాణాలు అధికంగా చేయడం, భార్యాభర్తలు ఉద్యోగాలు చేయడం, ఆర్థికంగా బలపడడం, బజారు రుచులకు అలవాటు పడడం లాంటి అవలక్షణాలతో జంక్ ఫుడ్ విప్లవం కొనసాగుతున్నది. డీప్ ఫ్రై లేదా అతి వేపుడు చేసిన జంక్ అండ్ ఫాస్ట్ ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం లేదా అధిక బరువు, మధుమేహం/బిపీ లాంటి జీవనశైలి రుగ్మతలు, కొలెస్టరాల్ పెరగడం, గుండె జబ్బులు, చర్మ వ్యాధులు, జీర్ణ సంబంధ వ్యాధులు, అలసట, సోమరితనం, మానసిక అస్థిరత, ఏకాగ్రత లోపించడం, దంత సమస్యలు, కొన్ని రకాల క్యాన్సర్లు, కాలేయం/మూత్ర పిండ సమస్యలు, పోషకాహార లోపం, నిరాశ, దురలవాటుగా మారడం, మానసిక సమస్యలు లాంటి అనారోగ్యాలు కలుగుతాయి.

భారత్‌లో జంక్ ఫుడ్ ఉప్పెన: అమ్మ చేతి వంట తినడం మాత్రమే తెలిసిన నాటి భారత మానవుడి నుండి నేటి డిజిటల్ నరుడి జీవనశైలిల్లో సమూల మార్పులు చోటుచేసుకున్నాయి. మహా నగరాలకు పరిమితమైన జంక్ ఫుడ్ నేడు వాడ వాడల్లో తిష్ట వేసింది. 1996లో మాక్‌డొనాల్డ్ సెంటర్ల రాకతో నేడు 400లకు పైగా శాఖలతో జంక్ ఫుడ్ కల్చర్ వేగంగా పెరగడం ప్రారంభమైంది. నేడు భారత్‌లో దాదాపు 400 వరకు కెఎఫ్‌సి సెంటర్లు నడుస్తున్నాయి, జంక్ ఫుడ్‌ను ప్రచారం చేస్తున్నాయి. నేడు బహుళజాతి సంస్థలు నెలకొల్పిన మాల్స్ ద్వారా జంక్ ఫుడ్ విరివిగా అమ్ముడు పోతున్నది, ఆరోగ్యాలను కాటు వేస్తున్నది. బర్గర్లు, పిజ్జాలు, వైట్ బ్రెడ్, వేపుడు పదార్థాలు, కుక్కీస్, పొటాటో చిప్స్, ఐస్ క్రీమ్స్, శీతల పానీయాలు, చాకొలేట్స్, ప్రాసెస్డ్ మీట్, స్ట్రీట్ ఫాస్ట్ ఫుడ్స్ లాంటి రూపాల్లో జంక్ ఫుడ్స్‌గా మార్కెట్‌లను ముంచెతున్నాయి. భారత్‌లో ప్రతి ఏట జంక్ ఫుడ్ వినియోగం 10 శాతం వరకు పెరగడంతో పాటు 93 శాతం వరకు పిల్లలు వారానికి రెండు పూటలు జంక్ ఫుడ్, 56 శాతం పిల్లలు ఐస్‌క్రిమ్స్/చాకొలెట్స్ తింటున్నారు. కౌమార యువత రోజుకు ఒక్కసారైనా ప్యాకెట్ ఫుడ్స్ తింటున్నట్లు, 40 శాతం పిల్లల లంచ్ బాక్సుల్లో ప్యాకెట్ ఫుడ్స్ ఉంటున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

అమ్మ చేతి వంట అమృత తుల్యమని, ఇంటి వంటలు ఆరోగ్య ప్రదాయినులు అని, బజారు చిరుతిండ్లు బేజారు చేస్తాయని, జంక్ ఫుడ్స్ తింటే రోగాలు దండయాత్ర చేస్తాయని గమనిస్తూ, మన ఆహారమే ఆరోగ్యానికి మూలమని తెలుసుకుంటూ, అనునిత్యం పోషకాహారం తీసుకుంటూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవిద్దాం, కుటుంబంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడదాం.

# ఆహారానికి ఆధునిక రూపం ఆరోగ్యానికి విఘాతం!"

ప్రతి సంవత్సరం జూలై 21వ తేదీన జరుపుకునే జాతీయ జంక్ ఫుడ్ డే, ఆధునిక జీవనశైలిలో భాగమైన ప్రత్యేకమైన రోజు. ఈ రోజున ప్రజలు సాధారణంగా పాటించే ఆరోగ్య నియమాలకు స్వల్ప విరామం ఇచ్చి, తమకు ఇష్టమైన రుచికరమైన, ఆకర్షణీయమైన ఆహార పదార్థాలను తినేందుకు సమయం కేటాయిస్తారు. ఇవే 'జంక్ ఫుడ్'గా పిలవబడే పదార్థాలు. వీటిలో అధికంగా చక్కెర, కొవ్వు, ఉప్పు ఉండటంతో పాటు, విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు వంటి పోషకాల స్థాయి తక్కువగా ఉంటుంది. అయినప్పటికీ రుచిలో ప్రబలమైన ఆకర్షణ ఉండటంతో ప్రజలు వీటిని మక్కువతో స్వీకరిస్తారు. ఈ రోజు ద్వారా అలాంటి పదార్థాలను మితంగా తినుతూ ఆనందించడానికి ఒక అవకాశం లభిస్తుంది. 'జంక్ ఫుడ్' అనే పదాన్ని 1972లో అమెరికాకు చెందిన శాస్త్రవేత్త మైఖేల్ జాకబ్‌సన్ మొదట ఉపయోగించారు. అయితే, 1950ల నాటికే అమెరికాలో ప్యాకెట్ ఫుడ్‌లు, రెడీ టు ఈట్ స్నాక్స్, కార్బొనేటెడ్ పానీయాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. కాలక్రమంలో ఈ వినియోగం అంతర్జాతీయంగా వ్యాపించి, పట్టణ జీవనశైలిలో ఒక భాగంగా మారింది. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో తినగలిగే వీలుతో పాటు రుచిలో విశేషమైన ఆకర్షణ కలిగి ఉండటం వల్ల జంక్ ఫుడ్ విపరీతంగా ప్రాచుర్యం పొందింది. జాతీయ జంక్ ఫుడ్ డే ఒక సామాజిక భావోద్వేగానికి ప్రతీక. ఇది రోజూ కఠినమైన ఆహార నియమాలకు కట్టుబడి జీవించే వారికి ఒక మితమైన విరామం. మితమైన తినడం ద్వారా రుచికి విలువ ఇచ్చేలా ఉండడం, ఆరోగ్యపరమైన నియమాలు పూర్తిగా విస్మరించకుండా ఆనందించడమనే భావన దీనిలో నిక్షిప్తమై ఉంటుంది.

'తినడం తప్పే' అనే తపన లేకుండా, ఒక్కరోజైనా మన ఇష్టమైన పదార్థాలను నిరాకరణ లేకుండా ఆస్వాదించ గలగడం దీనివల్ల సాధ్యమవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన గణాంకాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 39 శాతం మంది వయోజనులు అధిక బరువుతో బాధ పడుతున్నారు. వారిలో 13 శాతం మంది ఊబకాయానికి లోనవుతున్నారు. భారత దేశంలో ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. 2020 నాటికి భారత దేశ బాలలలో సుమారు 14 శాతం మంది అధిక బరువుతో బాధపడుతున్నారని అధ్యయనాలు తెలుపు తున్నాయి. దీని ముఖ్య కారణాలలో జంక్ ఫుడ్ వినియోగం ప్రధానమైనది. ఈ రోజున ప్రజలు ఇంట్లోనే తాము ఇష్టపడే వంటకాలను





తాయారు చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. కొంతమంది రెస్టారెంట్లకు వెళ్లి ప్రత్యేకమైన డిష్‌లను ఆస్వాదిస్తారు. స్నేహితులతో కలిసి జంక్ ఫుడ్ పార్టీలు ఏర్పాటు చేస్తారు. మరికొందరు స్థానిక స్ట్రీట్ ఫుడ్‌లు, కొత్త రుచుల కోసం అన్వేషణ చేస్తారు. సామాజిక మాధ్యమాలలో ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ ఈ రోజు ఆనందోత్సవంగా మారుతుంది. అయితే, జంక్ ఫుడ్‌ను అతి మోతాదుగా తీసుకోవడం వల్ల శరీరానికి తీవ్రమైన హానులు కలుగుతాయి. గుండె సంబంధిత రుగ్మతలు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువ. తరచూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం శరీరాన్ని మాత్రమే కాకుండా మనో వ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ రోజును పురస్కరించుకుని "మితమే మానవత్వం" అన్న దృష్టితో వినియోగాన్ని పరిమితం చేయడంపై దృష్టిపెట్టాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా తిరస్కరించాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాల్లో మన ఇష్టమైన ఆహారాన్ని ఆనందంగా తినడం జీవనానందాన్ని ఇస్తుంది. అయితే ఇది రోజువారీ అలవాటుగా మారకూడదు. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మితంగా తినే అలవాటు పెంపొందించు కోవాలి. ఒకరోజు ఆనందం, మిగతా రోజులు ఆరోగ్యం అనే భావన ఈ దినోత్సవానికి దిక్సూచి కావాలి. ఈ సందర్భంగా మనం సమకాలీన సమస్యలను కూడా పరిశీలించాలి. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, రెడీమేడ్ స్నాక్స్‌కి పట్టణ ప్రాంతాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఉద్యోగం, విద్య, ప్రయాణం వంటి కారణాలతో వేగంగా తినగలిగే ఆహారాలపై ఆధార పడడం పెరిగింది. ఫుడ్ డెలివరీ యాప్స్, రెస్టారెంట్ సంస్కృతి, స్ట్రీట్ ఫుడ్ కల్చర్"ఈ పరిస్థితులన్నీ కలసి, తాత్కాలికంగా రుచికోసం తినడమూ, దానికి బానిసలుగా మారి పోవడమూ మధ్య గల స్పష్టతను తొలగించేశాయి."ఇది పిల్లల్లో శారీరక చలనం లోపించి అకాల బరువు పెరుగుదలకు దారి తీస్తోంది. స్కూల్ క్యాంటీన్లలో, టిఫిన్ బాక్సుల్లో జంక్ ఫుడ్ స్థానం పెరగడం భవిష్యత్ తరాలకు హానికరం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ఆహారపు అలవాట్లపై శ్రద్ధ వహించాలి. పాలకులు ఆరోగ్య విద్యను పాఠ్యాంశాల్లో కలపాలి. పర్యావరణానికి కూడా జంక్ ఫుడ్ వినియోగం వల్ల హాని కలుగుతోంది. అధికంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, డిస్‌పోజబుల్ వస్తువుల వాడకం వల్ల మానవాళికే కాక ప్రకృతికి కూడా ముప్పు ఏర్పడుతోంది. ఇది వ్యర్థాల సంచయాన్ని పెంచుతుంది. అందుకే బాధ్యతాయుతమైన వినియోగం మార్గాన్ని అవలంబించాలి. అలాగే మన సంప్రదాయ వంటల్లోనే రుచికరమైన, ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. మిలెట్స్‌తో తయారు చేసే చిప్స్‌లు, జొన్న గారెలు, పప్పు వడలు, శనగల మిక్చర్‌లు ఎ ఇవన్నీ ఆరోగ్యానికి మంచివి. వీటిని ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యపరమైన ఆహార సంస్కృతిని కాపాడ వచ్చు. అంతేకాదు, మన యువతకు ఆరోగ్యపరమైన ఆహారపట్ల అవగాహన పెంపొందించవచ్చు. ఆహారం అనేది కేవలం ఆకలి తీరుస్తూ శరీరానికి ఇంధనం ఇచ్చే ప్రక్రియ కాదు. అది మన కుటుంబ బంధాలను, సంస్కృతిని ప్రతిబింబించే అనుబంధం. జంక్ ఫుడ్‌తో మమేకమవుతూ మన సంప్రదాయ వంటల విలువను మర్చి పోకూడదు. పిల్లలలో చిన్ననాటి నుంచే ఆహారపట్ల సరైన అవగాహన కలిగించాలి. ఈ నేపథ్యంలో జాతీయ జంక్ ఫుడ్ డే మనకు ఒక ఆత్మపరిశీలనకు దారి చూపుతుంది. ఆహారాన్ని శాస్త్రీయంగా, సమతుల్యంగా చూసే దృష్టిని పెంపొందించాలి. ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూనే, ఒకరోజు అయినా ఇష్టమైన రుచులను ఆస్వాదించడానికి అవకాశం కల్పించాలి. ఈ జూలై 21న, ఒక్కరోజు సంతోషంగా గడపండి కానీ మిగతా 364 రోజులు ఆరోగ్యంగా గడపాలని సంకల్పించండి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# పదవిలో పవిత్రత, కలంలో కవిత్వం కలబోసిన జీవితం




ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అనే గంభీరమైన వ్యవస్థలో ఒక మానవీయ హృదయం కలిగిన అధికారి కావడం అరుదైన విషయం. అదే విధంగా, పదవీ బాధ్యతలపై నిబద్ధతతో పాటు సాహిత్య తపస్సులో అంతర్నిర్మితంగా జీవించడం అద్భుతం. ఈ రెండు గుణాల సమన్వయ రూపమే జె. బాపురెడ్డి. పాలనా రంగంలో భద్రతతో, సమర్థతతో సేవలందించినా... అంతర్గతంగా మౌన తత్వవేత్తగా, చింతనా పరుడిగా, లోతైన కవిత్వ స్పర్శ కలిగిన రచయితగా అభివృద్ధి చెందారు. జె. బాపురెడ్డి 1936, జూలై 21న కృష్ణారెడ్డి – రామలక్ష్మిదంపతులకు తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, సిరికొండ గ్రామంలో జన్మించారు. పాఠశాల దశ నుంచే పఠనానికీ, భావ ప్రపంచానికీ ఆసక్తి కలిగి ఉన్న ఆయన, విద్యాభ్యాసాన్ని హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్శిటీలో కొనసాగించారు. పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లాంటి ప్రజాసేవకు సంబంధిత విషయాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగించుకుని ఐఏఎస్‌కి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వాలలో వివిధ కీలక పదవుల్లో పనిచేశారు. జిల్లా కలెక్టర్‌గా ప్రజల మధ్యకు వెళ్ళిన తొలి శ్రేణి అధికారిగా గుర్తింపు పొందారు. కార్యాలయం గదిలో కాకుండా గ్రామాల్లో, సమస్యల మధ్య ప్రజలతో కలిసి పనిచేసిన సేవా నిరతి, నిబద్ధత కలిగిన శ్రేష్ఠమైన పరిపాలకుడు ఆయన.

అయితే, ఆయన పాత్ర ఒక్క పరిపాలనా వ్యవస్థతో పరిమితమవ్వలేదు. పదవిలో ఉన్నప్పుడే కాక, పదవీ విరమణ అనంతరం పూర్తిగా సాహిత్య సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. మౌనంగా, ఆంతర్య చింతనతో, భాషపై పదును పెట్టిన ఆయన కవిత్వం, సమకాలీనతను తేటతెల్లంగా ప్రతిబింబించే వచన రచనలు, పరిపాలన లోని లోతులను తాత్వికంగా విశ్లేషించే వ్యాసాలు అన్నీ ఆయన భావ ప్రపంచాన్ని పటిష్టంగా చాటాయి.

"చెట్టు నీడ" అనే కవితలో

"నాలోన సేదతీర్చిన నీడలకు
నేం చేయలేకపోయాను,
కానీ నా నీడను మాత్రం
ఎవరికైనా పంచుకుంటాను"అనే పంక్తులు ఆయన సేవాధర్మాన్ని, నిర్లౌకికతను ప్రతిబింబించేవి. ఇదే కవితలో కనిపించే ఆత్మీయత, మౌనం, త్యాగ భావన ఆయన్ని అధికారిలో ఓ ఆత్మవేదన గల కవిగా నిలబెట్టాయి. "కలల దారులు" కవితా సంపుటిలో ఆయన వ్యక్తిగత అనుభవాలనే కాక, సామూహిక స్పందనల్ని పదాల్లో బంధించారు. కలలు చూసే మనిషి యథార్థానికి ఎలా ఎదురవుతాడో, ఆశలు ఎలా విరగ బెడతాయో, ఆశయాలు ఎలా రూపమిస్తాయో స్పష్టంగా ఆ కవిత్వంలో కనిపిస్తుంది. "వాస్తవం ఎదురయ్యే దారులే చివరికి పయనం" అనే వాక్యం జీవిత చాతుర్యాన్ని ప్రతిబింబించే అక్షర సత్యం.

ఇక పరిపాలన మీద ఆయనకు ఉన్న లోతైన అవగాహన అనేక వ్యాస రూపాల్లో వెలువడింది. "పరిపాలనా ధ్యానాలు", "ఆలోచనా పథాలు" వంటి వ్యాస సంకలనాలు అధికార వ్యవస్థల్లోని నైతికత, సమర్థత, ప్రజల జీవన ప్రమాణాల మధ్య సంబంధాన్ని విశ్లేషించాయి. "పదవులు పాలక అధికారాలుగా కాక, బాధ్యతల నెరపుగా ఉపయోగ పడాలిబీ ప్రజాస్వామ్యంలో శాసక వర్గం కాక, సేవక వర్గంగా రూపాంతరం చెందాలి" అన్న ఆయన భావన, నిజంగా ప్రజాహిత పరిపాలనకు మార్గదర్శిని.

ఆయన వ్యక్తిత్వాన్ని వ్యక్తీకరించే అంశం మౌనం. ఆ మౌనం భయంకరమైన ఖాళీగా కాక, లోతైన తత్వవ్యాఖ్యానంగా మారేది. ఆయన మాట్లాడిన మాటలు కన్నా మౌనంగా చెప్పిన సందేశాలు ఎక్కువ. ఆత్మగౌరవం, నిగ్రహం, వినయం ఓవన్నీ ఆయన జీవన ధ్యానం. ఆయనను సన్నిహితంగా చూసినవారు, కలిసి పనిచేసిన అధికారులు, సాహితీ వేత్తలు చెప్పే మాటలు ఇదే చెబుతాయి. "ఆయన గదిలో కుర్చీలో అధికారి... కానీ బయట సాహితీవేత్త... ప్రజల్లో మానవతా వాదిగా కనిపించేవారు" అంటారు మాజీ ఐఏఎస్ అధికారి ఎస్. ఆర్. నాయుడు. "ఆయన వచనంలో పదం పదంగా వేదార్థం ఉంటే, వాక్యాల్లో సాధ్వీ లక్ష్యం ఉండేది" అంటారు రచయిత శివరామకృష్ణ. ఇలాంటి విశిష్టమైన జీవితం నేటి యువతకు, అధికారులకు, రచయితలకు ఒక మార్గదర్శనం. పదవిలో ఉండగలిగినా, పదంలో పరిమళించ గలిగిన వ్యక్తి చాలా అరుదు. జె. బాపురెడ్డి అలా ఇద్దరినీ సమన్వయపర్చిన అద్భుత జీవనం గడిపారు. కేవలం పదవిలో కాక, పదాల్లోనూ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయే వ్యక్తి అయిపోయారు.

## బిక్షపతి గౌడ్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి, జూలై 20(వుదయం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ముత్తి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యం తో ఆస్పత్రి లో చికిత్సపొంది వైద్యుల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. ఆదివారం అతనిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి దైర్యం చెప్పడం జరిగింది. తదుపరి చికిత్స కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మగాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనులలో అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తాం....

- గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం..
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం..
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద





మంచిర్యాల జిల్లా ,జూలై 20(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఎలాంటి అవినీతికి చోటు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పనులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించి అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ఎలాంటి అవినీతి లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక మార్గాల ద్వారా ఆర్థిక స్వావలంబన పొందే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి రుణ సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు సకాలంలో అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి రాష్ట్రమంతా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి మండల కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా రవాణా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నుండి 5 నూతన బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగిందని, చెన్నూరు పట్టణంలో ఆర్ టి సి బస్ డిపో కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామని తెలిపారు. సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నూతనంగా నిర్మించడంతో పాటు గత ఆరోగ్య కేంద్రాలలో వసతులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. 18 నెలల కాలంలో సుమారు 500 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మూడు నెలల సన్న బియ్యం ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో సుమారుగా 8 వేల నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇటీవల దండేపల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు చెల్లించిన బిల్లులలో స్వయం సహాయక సంఘాలకు 3 మూడు శాతం కమిషన్ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించి ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహిళల కోసం నిర్మించ తలపెట్టిన మహిళా భవన్ కొరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, పనులు చేపట్టి కొనసాగించడం జరుగుతుందని, దసరా పండుగ వరకు భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలకు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను చేరుతున్నారని తెలిపారు. మహిళలకు కల్పించిన అవకాశాలను మెరుగు పరుచుకుని ముందుకు సాగితే మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం సుమారు 256 స్వయం సహాయక మహిళా సంఘాలకు 25 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాల చెక్కులను అర్హులైన మహిళలకు అందించారు. చెన్నూర్, కోటపల్లి, భీమారం మండలాలలో నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లోకాకళ్యాణార్ధం ధర్మపురిలో శ్రీ రామానందేశ్వర స్వామి ఆలయంలో...

**-రుద్రాభిషేకం,పత్రి పూజ, అన్నపూజ**

**-వరుణుడికి ప్రత్యేక పూజలు**



ధర్మపురి జులై 20(వుదయం విలేకరి): ప్రాచీన పుణ్యక్షేత్రం ధర్మపురిలోని శ్రీ రామానందేశ్వర స్వామి ఆలయంలో గత రెండు రోజులుగా లోక కళ్యాణార్థం ,వర్షాలు సమృద్ధిగా కురవాలని,ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేద పండితుల వేదమంత్రాల మధ్య రుద్రాభిషేకం,పత్రి పూజ,అన్నపూజ, వరుణు డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్ర మాలు అనంతరం పురవీధుల్లో శివ నామస్మరణ చేస్తూ, భజన సంకీర్తనలతో ఊరేగింపుగా గోదావరి నది వరకు సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించు కుని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చా రు.పూజా కార్యక్రమాలు అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.

## ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-మున్నూరు కాపు సంఘం సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి**

**-అధ్యక్షుడు చీపురుశెట్టి. రాజేష్**





ధర్మపురి జులై 20( వుదయం విలేఖరి ) ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సేవా సంఘం నూతన కార్య వర్గాన్ని ఆదివారం సంఘం కార్యాలయంలో ఎన్నికల అధికారి చెరకు. రాజన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చిపిరిశెట్టి. రాజేష్,ప్రధాన కార్యదర్శి బండి. మహేష్, ఉపాధ్యక్షులు గా చల్ల.రవి,ముత్తినేని.లక్ష్మణ్, కోశాధికారిగా బుక.మహేష్, కార్యదర్శులు గా పానుగంటి. రవి,బుక.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు గా బట్టి.మహేష్, సంగి.రాజన్న,15 మంది కార్యవర్గం సభ్యులు ఎన్నికైన నట్లు ఎన్నికల అధికారి చెరకు.రాజన్న ప్రకటించారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గురుతర భాధ్యతలు అప్పగించిన సంఘం సబ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## నటుడు ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన తలసాని,పద్మారావు గౌడ్,దాసోజు శ్రవణ్

హైదరాబ్బాద్ జూలై 20: నటుడు ఫిష్ వెంకట్ కుటుంబాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్ తోపాటు దాసోజు శ్రవణ్ పరామర్శించారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 53 ఏళ్ల ఫిష్ వెంకట్ శుక్రవారం రాత్రి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. రెండు కిడ్నీలూ చెడిపోవడంతో డయాలసిస్ కోసం కుటుంబ సభ్యులు ఆయనను కొన్ని రోజుల క్రితం ఆసుపత్రిలో చేర్పించారు. ఆయన మృతి తర్వాత నివాళర్పించేందుకు సినిమా వాళ్లెవ్వరు కూడా రాలేదు. ఒక్క గబ్బర్ సింగ్ బ్యాచ్ తప్ప. ఆయనకు సినీ ఇండస్ట్రీ నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలో బిఆర్ఎస్ నేతలు, హైదరాబాద్ ఎమ్మెల్యేలు అయిన తలసాని, పద్మారావు గౌడ్.. వారితోపాటు దాసోజు ఆదివారం రామ్ నగర్ లోని ఫిష్ వెంకట్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి.. వారికి ధైర్యం చెప్పారు.అలాగే ఫిష్ వెంకట్ ఆస్పిటల్ బిల్లు రూ.18 లక్షలు తలసాని ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి...

**మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**ఒక మార్పు... అభివృద్ధికి మలుపు...**



కోరుట్ల జూలై 20 (వుదయం ప్రతినిధి) 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాలతో పట్టణంలోని పలు వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై ఆయిల్ బాల్స్ స్ప్రే చేయడం వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరమని తెలిపారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భంగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## నాటక రంగానికి పోణంగి అప్పారావు ఎనలేని సేవలు



తెలుగు నాటక రంగానికి పోణంగి శ్రీరామ అప్పారావు చేసిన సేవలు సాటి రానివి. అంతేకాదు ఉపాధ్యాయునిగా, ఉపన్యాసకునిగా, పరిపాలనా దక్షునిగా, రచయితగా, పరిశోధకునిగా ఆచార్య పోణంగి శ్రీ రామ అప్పారావు చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు జాతికి, కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహా మనీషి పోణంగి. పోణంగి శ్రీరామ అప్పారావు (జూలై 21, 1923 – జూలై 2, 2005) నాటకకర్త, అధ్యాపకులు, నాట్యశాస్త్రం అనువాదకులు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత. అప్పారావు 1923, జూలై 21 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, కొవ్వూరు తాలూకా, బందపురంలో జన్మించారు. కొవ్వూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో, విజయవాడ శ్రీరాజా రంగయ్యప్పారావు కళాశాలలో, ఆంధ్ర విశ్వ విద్యాలయంలోను విద్యాభ్యాసం చేశారు.తెలుగు నాటక వికాసం' అనే అంశంపై పరిశోధన చేసి 1961 లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా స్వీకరించారు. తెలుగు నాటక రంగాన్ని గురించిన సర్వ సమగ్రమైన గ్రంథమిది. 1967లో ఈ గ్రంథం వెలువడిన నాటినుంచి నాటక రంగానికి ప్రామాణిక గ్రంథంగా విరాజిల్లుతుంది. దీనికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. భీమవరం, రాజమండ్రి, కడప, శ్రీకాకుళం, మద్రాసు కళాశాలలో, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఉపన్యాసకులుగా, హైదరాబాద్ న్యూ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ గా, పాఠ్య పుస్తకాల ప్రత్యేకాధికారిగా, సాంస్కృతిక శాఖ ప్రత్యేకాధికారిగా, తెలుగు అకాడమీ – అంతర్జాతీయ తెలుగు సంస్థల స్థాపక డైరెక్టర్ గా, ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల ప్రధాన కార్యదర్శిగా, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ గా, ఆయా పదవులకే వన్నె తెచ్చారు.

రాష్ట్ర సంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకునిగా, తెలుగు అకాడమీ, అంతర్జాతీయ తెలుగు సంస్థ (అదే శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంగా మారింది) వ్యవస్థాపక సంచాలకునిగా అప్పారావు ఎనలేని సేవలందించారు. గతంలో హైదరాబాద్లో జరిగిన ప్రప్రథమ అంతర్జాతీయ తెలుగు మహా సభలకు ప్రధాన కార్యదర్శి హెూదాలో నిర్విరామంగా శ్రమించి, "నభూతో నభవిష్యతి" గా విజయ వంతం చేశారు. ఆనాటి ముఖ్య మంత్రి జలగం వెంగళరావు, విద్యా మంత్రి మండలి వెంకట కృష్ణారావు నేతృత్వంలో తెలుగుజాతి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా అంతర్జాతీయ తెలుగు మహా సభలకు రూపకల్పన చేసి, తర్వాతి మహా సభలకు మార్గ నిర్దేశనం చేశారనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అప్పారావు 1987 లో కలకత్తాలో జరిగిన విశ్వ ఉన్నయన్ సంసద్లో రాష్ట్ర నాట్య సామ్రాట్ బిరుదును, 1990లో హైదరాబాదు యువ కళావాహిని వారిచే నాటక రత్న బిరుదాన్ని, 1992 లో శ్రీకాళహస్తి భరతముని ఆర్ట్స్ అకాడెమీ వారిచే కళారత్న బిరుదాన్ని అందుకున్నారు. భరతముని సంస్కృతంలో వ్రాసిన నాట్య శాస్త్రాన్ని డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు తెలుగు లోకి అనువదించారు. నాట్యంలోని వివిధ అభినయాలపై సవివరంగా ఎన్నో పుస్తకాలు రచించారు. నాట్యంలో శిక్షణ ఇచ్చే గురువులకు, నృత్యం నేర్చుకునే కళాకారులకు అవి ప్రామాణిక పాఠ్య గ్రంధాలుగా గుర్తింపు పొందాయి. అలనాటి నాటక రంగ ప్రముఖుల జీవిత విశేషాలను సేకరించి, గ్రంథస్తం చేశారు. ఎన్నో ప్రభుత్వ, ప్రయివేటు, స్వచ్ఛంద సాంస్కృతిక సంస్థలు ఆయనను గౌరవించి సత్కరించాయి. దేశ, విదేశాలలో నాట్య శాస్త్రం.పైన, రంగస్థల విషయాలపైన పరిశోధనలు చేసి, అనేక ప్రసంగాలు చేశారు.తాజ్ మహల్ (నాటిక), విశ్వభారతి (నవల), వేణువు (పద్యాత్మక గద్యము), నాట్యశాస్త్రము (గుప్తభావ ప్రకాశికా సహితము – జాతీయ బహుమతి పొందిన గ్రంథం), నాటక రచనా ప్రయోగములు (సిద్ధాంత గ్రంథము), తెలుగు నాటక వికాసము (డాక్టరేట్ పట్ట పరిశోధన వ్యాసము) తదితరాలు ఆయన ఇతర రచనలు. 'నాట్యశాస్త్ర 'గ్రంథానికి దివంగత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా కేంద్ర సాహిత్య అకాడమీ జాతీయ అవార్డును అందుకొన్నారు.



# గ్రంథాలయ భవనం మంజూరి చేయిస్తా.

**–జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు.**



చంద్రుగొండ, జులై20:( వుదయం ప్రతినిధి ) చంద్రుగొండలో గ్రంథాలయ భవనం మంజూరి చేయిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన పసుపులేటి వీరబాబు హమి ఇచ్చాడు. ఆదివారం చంద్రుగొండ మండల మున్నూరుకాపు సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన గ్రంథాలయ చైర్మన్ వీరబాబును ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీరబాబు మాట్లాడుతూ చంద్రుగొండ మండల బిడ్డగా మున్నూరుకాపుల ఐక్యతకు కృషి చేస్తానని, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసీలు, ముఖ్యంగా మున్నూరుకాపులు ముందుండాలన్నారు. అన్ని రాజకీయపార్టీలు మున్నూరుకాపులకు రాజకీయంగా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు లంకా నరసింహారావు, రామిశెట్టి సైదయ్య, వెలగల మధు, శెట్టిపల్లి క్రిష్ణయ్య, యాసం కాశీ విశ్వనాథం, అంచ క్రిష్ణ, కూసాల లక్ష్మీపతి, బోగి క్రిష్ణ, ఆకుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు..

# పేకాట స్థావరంపై దాడులు.. నగదు, సెల్‌ఫోన్లు,బైకులు స్వాధీనం



అన్నపురెడ్డిపల్లి జూలై 19 : (వుదయం ప్రతినిధి ) పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు నగదు, బైకులు ,సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాలు మేరకు..అన్నపురెడ్డిపల్లి మండల పరిధి కంపగూడెం శివారులో శనివారం మధ్యాహ్నం సమయంలో కొందరు వ్యక్తులు నగదుతో పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారని వివరించారు. ఈ దాడిలో నలుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 20,000 నగదు, 4 సెల్‌ఫోన్లను ,ఒక బైక్ , పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. గేమింగ్ ఆక్ట్ ప్రకారం నలుగురు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు ఒక వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్సై వివరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ.

**–స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి.**



ఖానాపురం జూలై 20 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసినట్లు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యుడు బొల్లం హరీష్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని హై స్కూల్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం గ్రామంలోని అన్ని పార్టీల సహాయ సహకారంతో నిర్మాణం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాహెబ్, నాయకులు సుదగాని మురళి, పసునూరి వెంకటేశ్వర్లు, ఎస్కే శుక్రుమియా, ఎస్కే మౌలానా, వేల్పుల లింగయ్య, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు గొల్లపల్లి సురేష్, దబ్బెట శ్రీనివాస్, పెద్దపల్లి యాకన్న, చెడిపాక అశోక్, బానోత్ నగేష్, నాగూల రమేష్, షేక్ హసన్, నారగోని సాయి, గారె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జులై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి.

**–విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి.**
**–ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 20. నర్సంపేట పట్టణంలో ఏఐఎండీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, సమస్యల వలయంలో సంక్షేమ హాస్టల్లో కొట్టు మిట్టా డుతున్నాయని వర్షాకాలంలో వర్షం కురిస్తే చాలావరకు హాస్టల్ భవనాలు, పాఠశాల భవనాలు నాని కూలిపోయే ప్రమాదం ఉందని వాటిని వెంటనే కూల్చివేసి నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు ఉచిత బస్సు పాసులంది ఇవ్వాలని, విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్స్ చార్జీలను పెంచాలని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను కట్టడి చేయాలని పటిష్టమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అనుమతి లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను సీజ్ చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలలో షూ, టై, బెల్ట్, పాఠ్యపుస్తకాల దందా పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 23 నాడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయవలసిందిగా తల్లిదండ్రులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కళ్ల పెల్లి రాకేష్ , వంశీ, సాగర్ , అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పనపల్లిలో ఆషాడమాస బోనాలు.



చంద్రుగొండ, జులై20: (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామంలో ఆదివారం ఆషాడమాసం బోనాలను అమ్మవారికి సమర్పించారు. గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు తెల్లవారుఝాము నుండే పుణ్యస్నానాలు ఆచరించి, బోనాలతో ఊరి బొడ్రాయి నుండి మొక్కలు మొక్కి, గ్రామ శివారులోని ముత్యాలమ్మ అమ్మవారి దగ్గరకు వెళ్లి మొక్కులు సాంప్రదాయ పద్దతిలో చెల్లించారు. ప్రతి ఏడాది ఆషాడమాసంలో ముత్యాలమ్మకు, గ్రామదేవతలకు బోనాలతో మొక్కులు చెల్లించటం వల్ల పంటలు పండుతాయని, పంటలపై ఎటువంటి దుష్ప్రభావం ఉండదని గ్రామస్తుల నమ్మకం. గ్రామం నుండి బోనాలతో మహిళలు మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి మొక్కులు చెల్లించారు...

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం.



చంద్రుగొండ, జులై20: (వుదయం ప్రతినిధి) ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దామని ప్రవేట ఎలక్ట్రిషన్ల సంఘం మండల కమిటి పిలుపునిచ్చింది. ఆదివారం అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ఇందిరాగాంధి సెంటర్ వరకు ప్రదర్సన నిర్వహించి, స్థానికలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే అనర్దాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వల్ల రాబోయే రోజుల్లో సమస్యలు అధికం కావచ్చున్నారు. కార్యక్రమంలో ప్రవేటు ఎలక్ట్రిషన్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ ఆసిప్, షేక్ మస్తాన్, కాకటి రవిబాబు, ఐనోలు లక్ష్మణ్, రిటర్డు హెడ్మాస్టర్ సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు...

# శుభకార్యానికి హాజరైన చిన్నారులను ఆశీర్వదించండి కాంగ్రెస్ నాయకులు



మధిర జూలై 20 (వుదయం ప్రతినిధి) మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు కాపారపు బాలాజీ స్వప్న దంపతుల కుమార్ కుమారుడు లోచన కుమార్ నూతన వస్త్రాలంకరణ పంచల వేడుక కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాజీ సర్పంచ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు, వెంకట్రావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్, యూత్ నాయకులు పోచేపల్లి గోపి, కోట డేవిడ్, దూదేకుల జానీ, సాకే దుర్గ, పాముల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా లో స్పాట్ అడ్మిషన్స్.

**–స్పెషల్ ఆఫీసర్ శారద.**

అన్నపురెడ్డిపల్లి, జులై 20 : (వుదయం ప్రతినిధి ) మండలం లోగల కస్తూర్బా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ శారద తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈమె విలేకర్లతో మాట్లాడారు. ఎంపీసీ 20 సీట్లు బైపిసి గ్రూపులో 10 సీట్లు ఇంగ్లీష్ మీడియం లో అందుబాటులో ఉన్నాయన్నారు ఆసక్తి కలిగిన విద్యార్థులు 21 సోమవారం రోజు కళాశాలకు వచ్చి అడ్మిషన్స్ పొందాలని కోరారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి "36 వేల" ఆర్థిక సహాయం



తుంగతుర్తి /శాలిగౌరారం: ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని చిత్తలూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త అయినా పిర్నాయకం అనంతరావు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దాతలు క్వింటా 50 కేజీల బియ్యంతో పాటు 36వేల రూపాయలు నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరగాని రవీందర్, వడ్లకొండ సైదులు, అంబటి యాకేష్, భాను, పీర్ణయకం కృష్ణమూర్తి, వెంకటేష్, సైదులు, హనుమంతు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ఎమ్మెల్యే రేవూరి లక్ష్యం

**–పరకాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్**



హనుమకొండ, జూలై 20(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ 13వ వార్డ్ పరిధి లో పాస్టర్ బొచ్చు ప్రకాశం ఇంటి ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. వార్డ్ పరిధిలోని సమస్యలపై పట్టణ కమిటీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగలరని అన్నారు. 13వ వార్డు ఇంచార్జ్ మెరుగు శ్రీశైలం గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ పరకాల పట్టణాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి దిశలో నడిపించుటకు అనేక నిధులతో పరకాలను అభివృద్ధి పనులు చేపిస్తున్నాడు గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరకాల పట్టణం అభివృద్ధిలో శూన్యమై అనేక సమస్యలతో ఇబ్బందులకు గురైంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో త్వర త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష చేసి ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించడమే ఎమ్మెల్యే ఏకైక లక్ష్యం. పరకాల పట్టణాన్ని విద్యా వైద్య పరిశ్రమలు వ్యాపార వాణిజ్య రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. పట్టణంలోని డ్రైనేజీ సమస్య సిసి రోడ్ల నిర్మాణం చేయుటకు అనేక నిధులు తీసుకొచ్చి పట్టణాన్ని డ్రైనేజీ సమస్య నుంచి తొలగించడానికి ప్రత్యేక నిధులతో పరకాల పట్టణం అన్ని వార్డులలో డ్రైనేజీ శిష్యాన్ని నిర్మాణం చేయుటకు చేపిస్తున్నారు మరియు ఇందిరమ్మ ఇళ్లల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా బిల్లులు త్వర త్వరగా అందించుటకు అధికారులతో మాట్లాడి పేదవాడి ఇంటికల నెరవేరాలని బిల్లులు ఇప్పించడం జరుగుతుంది. ఎప్పుడు వర్గాల ఎమ్మెల్యే పేద ప్రజల కోసం నిత్యం పేదవాడి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గారు అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, బొచ్చు సారయ్య, బొచ్చు బాబు, మెరుగు రామన్న, బొచ్చు భాస్కర్, బొచ్చు శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొచ్చు మహేష్, సరిత, బొచ్చు జెపి, బొచ్చు జితేందర్, బొచ్చు బాబు బొచ్చు మహేందర్ మెరుగు శ్రీనివాస్ మామిడి సురేష్ బాలాజీ వేణు నామాల సురేష్ ఎండి హాజీ కరుణాకర్ బొచ్చు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల్లోకి వెళ్లిన సీఐ రఘుపతి రెడ్డి.



నర్సంపేట వుదయం ప్రతినిధి జులై 20 నర్సంపేట పోలీస్ సిఐ రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట మండలం లోని ఇప్పల్ తండా గ్రామంను సందర్శించి గ్రామస్థులతో సిఐ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలని , సైబర్ నేరాల బారిన పడకూడదని, తల్లి తండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని మైనర్ పిల్లలకు వాహనాలు అప్పగించరాదని, అదే విధంగా గ్రామంలో గంజాయికి సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సంఘ విద్రోహానికి ఎవరు పాల్పడ్డా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామాలు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం బాగుంటుందని గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి సమైక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ కు ఆవు మృతి

**–ఆర్థికంగా ఆదుకోవాలి బికేఎస్ డిమాండ్**



నారాయణపేట టౌన్ జూలై 20(వుదయం ప్రతినిధి) విద్యుత్ షాక్ కు ఆవు మృతి చెందిన సంఘటన ఒకటి ఉట్కూరు మండలం నిడుగుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి భారతీయ కిసాన్ సంగ్ నాయకులు అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం నిడుగుర్తి గ్రామంలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి బాపురం గ్రామానికి వెళ్లే దారిలో వి.అనంతరెడ్డి పొలం ట్రాన్స్ ఫార్మర్ దగ్గర ఎర్త్ వైరుకు గ్రాసం వేస్తున్న సందర్భంలో ఆవు కు విద్యుత్ షాక్ తగిలింది. ఇది గమనించి పక్కనున్న పొలం వారు చూసి విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. అక్కడున్న భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మధుసూదన్ రెడ్డి,రాజా గౌడ్,మాజీ సర్పంచ్ హనుమంతు,సాకలి మనోహర్,రాజ వర్ధన్ రెడ్డి, కురువ కురుమప్ప తదితరులు చూసి సంఘటన స్థలంలో దిగ్భందికి గురి అయి శంకర్ గౌడకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ విషయాన్ని విద్యుత్తు లైన్ మెన్ వెంకటేష్ కి సమాచారం అందించగా వెంటనే విద్యుత్తు నిలుపదల చేసి లైన్మెన్ ఆవును ట్రాన్స్ ఫార్మర్ నుండి పక్కకు తొలగించారు. ఇట్టి విషయాన్ని పై అధికారులకు, ఏఈకి సమాచారం అందించి పశు వైద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు భారతీయ కిసాన్ సంగ్ నాయకులు తెలిపారు. ఈ విషయము ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,జిల్లా సహా కార్యదర్శి మహిపాల్ రెడ్డి,పగడి మారి గ్రామ అధ్యక్షుడు నాగార్జున కు విషయాన్ని వివరించారు. కాగా విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన విషయాన్ని ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇచ్చి తప్పకుండా వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థికంగా సాయం చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు భారతీయ కిసాన్ సాంగ్ నాయకులు తెలిపారు.

# వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి: భాగం హేమంతరావు సిపిఐ జాతీయ సభ్యులు




మధిరజూలై 20 (వుదయం ప్రతినిధి): వందేళ్ల సుదీర్ఘ పోరాటాల స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్కారం కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు.సిపిఐ ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలు రెండవ రోజు ముఖ్యఅతిధిగా హాజరైన భాగం హేమంతరావు మాట్లాడుతూ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కరంకోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తోందన్నారు.సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రలో భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం,ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని,అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు.శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 2025 డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన లింగాల కమల్ రాజ్







మధిర జూలై 20 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించి ప్రజల పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు తో పాటుగా పార్టీ ముఖ్య నాయకులు.మధిర పట్టణానికి 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అందరూ సంతోషించారు కానీ అర్థం కాని డ్రైనేజీ అయిందన్నారు.2014 తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేసినటువంటి సిమెంట్ రోడ్ల విధ్వంసంజరుగుతుందన్నారు.ప్రణాళిక లేకుండా ఇష్టరాజ్యాంగ పనులు జరుగుతున్నాయి.బిఆర్ ఎస్ మీద కోపం ఉంటే సిమెంట్ రోడ్ల విధ్వంసం చేయాల ప్రజలు కనీసం పాదచారులు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. టూ వీలర్స్ పై కూడా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒక టీచర్ చనిపోయినారు ఇద్దరికీ చేయి కాలు విరిగినాయి తెలియకుండా ఇంకా ఎంతోమంది ఇబ్బందిపడ్డారు.నాసిరకం పైపులు వేస్తున్నారు అవి ఇప్పటికే కొన్ని చోట్ల చతికిపోయి ఉన్నాయి. ప్రజలకు ఉన్న ఇబ్బందులు గమనించండి, ఈ అండర్ గ్రౌండ్ వర్కు నాసిరకం పైపులు నాణ్యత లోపం పనుల గురించి తక్షణమే రివ్యూ చేయండి.వార్డు అధికారులతో వెంటనే ఇబ్బందులు ఉన్న చోట సరి చేయించాలి కానీ మున్సిపల్ కమిషనర్ సిబ్బంది స్పెషల్ ఆఫీసర్ ఏం చేస్తున్నారు ప్రజల ఇబ్బందులు మీకు పట్టవా అని ప్రశ్నించిన లింగాల కమల్ రాజ్.తక్షణం రివ్యూ చేసి ప్రజలకు ఉన్న ఇబ్బందులు నుండి రిలీఫ్ కలిగే విధంగా చేయని యెడల బట్టి కార్యాలయాన్ని ఇంటిని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేయవలసి వస్తుందని హెచ్చరించినారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ యన్నం శెట్టి వెంకట అప్పారావు, శివాలయం మాజీ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఆళ్ల నాగబాబు ,పరిస శ్రీనివాసరావు, లంకె మల్ల నాగేశ్వరరావు, అబ్దుల్ కురేష్, కొత్తపల్లి నరసింహారావు, చీదిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీడు లో ఘనంగా ముగిసిన గంగాలమ్మ తల్లి బోనాల జాతర

**-వెదురుల వానల కోసం గ్రామస్తుల ఆరాధన**



మధిర జూలై 20 (వుదయం ప్రతినిధి) మధిర మండలం వంగవీడులో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని, వంగవీడు గ్రామంలో ప్రాచీనంగా కొనసాగుతున్న శ్రీ గంగాలమ్మ తల్లి బోనాల జాతర ఈరోజు గ్రామ ప్రజల సమష్టి పాల్గొనటంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ జాతరకు గ్రామ పెద్దలు,నాయకులు,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి బోనాలు సమర్పించి, గ్రామానికి ఎడతెరిపి లేని వానలు పడాలని, పంటలు బాగా పండాలని, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థనలు చేశారు.జాతరను గ్రామ పెద్దలు, నాయకులు కలిసి పర్యవేక్షించారు. గ్రామ యువత, స్త్రీమణులు, చిన్నపిల్లలు అందరూ కలిసిమెలిసి భాగస్వాములయ్యారు. ప్రత్యేకంగా అమ్మవారికి అలంకరణలు, పల్లకీ ఊరేగింపు, బోనాల సమర్పణ, నృత్యాలు, హారతుల కార్యక్రమం నిర్వహించబడ్డాయి.కార్యక్రమం అనంతరం తీర్థ ప్రసాద వితరణ గ్రామస్థులకు నిర్వహించబడింది. గంగమ్మ తల్లి దేవతను నీటి తల్లి, వ్యాధి నివారిణి,గ్రామరక్షకురాలుగా పూజిస్తారు. ఆషాఢ మాసంలో బోనాలు సమర్పించడం ద్వారా వర్షాలు ఎటువంటి అంతరాయం లేకుండా పడాలనే ఉద్దేశంతో ఆరాధన చేస్తారు. ఇది ప్రకృతిని సంతృప్తి పరచే గ్రామీణ సంప్రదాయం, వర్షాభావం, రోగాలు, అనుభవిస్తున్న కష్టాలను పోగొట్టేందుకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన పూజా విధానం.ఈ జాతరలో గ్రామస్తుల ఐక్యత, భక్తి, సంస్కృతి ప్రతిబింబించాయి. గ్రామ పెద్దల నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, గ్రామ సమైక్యతకు చిరునామా అయ్యింది. ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం.

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




రాయపర్తి జులై 20 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నది నీళ్ల కోసం నిధుల కోసం దానిని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తున్న ఇప్పటివరకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని వెంటనే సాగునీరును విడుదల చేయాలి.రాయపర్తి మండలంలో ఎడారిగా మారిన శ్రీ రామ్ సాగర్ కాలువలు.రైతుల కు సకాలంలో నీళ్లు ఇవ్వకపోతే, రైతు సమస్యలు పరిష్కరించాకపోతే సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు.గత తెలంగాణ ప్రభుత్వంలో రైతుల అవసరానికి సకాలంలో సాగునీరు అందించడం జరిగింది... అలాగే చెరువులు, కుంటలు సమృద్ధిగా నింపడం జరిగింది, నీళ్లు బందు పెట్టమని రైతులు అనేవరకు గత ప్రభుత్వంలో నీళ్లు ఇచ్చారు.కేశవపురం లో ఆగిన దేవదుల సబ్ కెనాల్ పనులను వెంటనే పునరుద్దించాలి... తద్వారా %హా=హ్రా% కాలువకు ఎగువన గల గ్రామాలు కేశవపురం, కోలన్ పల్లి, కాట్రపల్లి, పోతిరెడ్డి పల్లి, మరియు తండాలు, కిష్టపురం, మొరిపిరాల పై భాగం కొండూరు, గన్నరం, తిర్మలయాపల్లి, బురాన్ పల్లి, గ్రామాలకు నీరు వచ్చే ఆ చెరువులు నిండుతాయని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాల్వ పనులను సకాలంలో పూర్తిచేసి రైతుల నాదుకోవాలని అన్నారు .ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సంతోష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, వేణు సుధాకర్ రాము రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు చక్రాల బండి కోసం ఓ అభాగ్యుడి నిరీక్షణ

**-ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మారవా అని వికలాంగుడి రోధన.**

**-ప్రభుత్వం అందించే వికలాంగుల పెన్షన్ మందులకే సరిపోవట్లేదని వికలాంగుడి ఆవేదన.**

**-మూడు చక్రాల బండి సాయం చేస్తే నా చేతనైన పని నేను చేసుకుంటానని అధికారులను , రాజకీయ నాయకులను వేడుకుంటున్న వికలాంగుడు**



వుదయం ప్రతినిధి జూలై 20 తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో చిన్న వయసులోనే పోలియో వచ్చి రెండు కాళ్లు సచ్చు బడిపోయి వికలాంగుడిగా మారిన పేర్ల. బిక్షం తండ్రి చంద్రయ్య ఇతని దీనగాద మనందరం ఒకసారి చదువుదాం , ఆలకిద్దాం, విందాం. పేర్ల బిక్షం చిన్నతనంలో పోలియో వచ్చి రెండు కాళ్లు సచ్చుబడి పనిచేయని స్థితిలోకి వెళ్లిపోయాడు ఆ తర్వాత కొన్ని సంవత్సరాల క్రితం నుండి గవర్నమెంట్ నుండి వికలాంగుల పెన్షన్ వస్తూనే ఉంది కానీ అతని యొక్క అనారోగ్యరీత్యా. ఆ వచ్చే పెన్షన్ తన యొక్క మందుల ఖర్చులకి సరిపోవటం లేదని దీనంగా తన గోడును వెల్లబుచుకుంటున్నాడు. కానీ మా ఇంట్లో వాళ్ళు వ్యవసాయ పనులకు వెళ్లిపోవడంతో నా యొక్క వ్యక్తిగతమైన చిన్న చిన్న పనుల నిమిత్తము బజారుకు వెళ్లి కొన్ని సామాన్లు కావచ్చు నా మందులు తెచ్చుకోవడానికి కావచ్చు మా ఇంటి వారికి నా చేతనైన చిన్న చిన్న పనులలో నేను వారికి సాయపడేందుకు కానీ లేదా నా సొంత పని చేసుకోవటానికి గాని బయటికి వెళ్లాలంటే కండ్లు , చేతులు ఉన్నాయి కానీ కాళ్లు నడవలేని పరిస్థితిలో ఉన్నందున బయటకి పోలేక నా యొక్క పనులను చేసుకోలేక మా ఇంటి వాళ్లు వ్యవసాయ పనులకు బయటకు వెళ్ళిపోతే నాకు సహకరించే వారు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నాను. అట్టి నాకు ఇంతకు ముందున్న గవర్నమెంట్ కూడా మూడు చక్రాల బండిని ఇవ్వలేదు నేను పలుమార్లు ఊర్లో ఉన్న రాజకీయ నాయకులకు కానీ అధికారులకు కానీ తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోయింది ఇప్పటికైనా సహృదయులైన పెద్దవారు ఎవరైనా సరే పెద్ద మనసుతో ఇలాంటి దీనస్థితిలో నేను ఎదుర్కొంటున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా నాకు మూడు చక్రాల బండిని ఇప్పించినట్లయితే నా యొక్క పనులకు నేను పురమాయించుకుంటూ బ్రతుకుతానని పెద్దలను వేడుకుంటూ విన్నవించుకుంటున్నానని అతని యొక్క గోడను ఎల్ల పుచ్చుకున్నాడు. మూడు చక్రాల బండిని అందిస్తారని ఆశిస్తున్నాను అట్టివారికి చేతులెత్తి మొక్కుతానని తెలియపరుస్తున్నారు కాబట్టి మంచి మనసున్న పెద్దవారు ఎవరైనా సాయం చేయాలని అట్టి సహాయాన్ని నేను నా కుటుంబ సభ్యులము మర్చిపోకుండా మీకు జీవితాంతం రుణపడి ఉంటామని చేతులెత్తి మొక్కుతున్నానని ఎన్నో సంవత్సరాలుగా ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నానని నా యొక్క గోడును ఆలకిస్తారని అతని యొక్క గోడును వెళ్లబోచుకుంటున్నాడు పెద్దలు ఎవరైనా ఏ పార్టీ వారైనా మూడు చక్రాల బండిని సహాయం చేయాలని కోరుకుంటున్నాడు.

# మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలం,

**-మహిళల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది,**

**-నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి**

**-మహిళల గౌరవాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం,**

**-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**-అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు**

నాగర్ కర్నూల్ జూలై 20(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబురాలు అత్యంత ఘనంగా అట్టహాసంగా జరిగాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని తీగల వెంకట స్వామి కళ్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేలను ఇందిరా మహిళా శక్తి సంబరాలకు మహిళలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మవిశ్వాసమే సమాజం పురోగతికి మూలము అని, అందుకు అనుగుణంగానే మహిళాలు ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన పునాది వేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మహిళలందరూ కోటీశ్వరులుగా మారడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల అభ్యున్నతి, ఆత్మవిశ్వాసమే తెలంగాణ రాష్ట్రానికి బలమైన పునాదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారని తెలిపారు. మహిళలకు నేడు అన్ని రంగాల్లోనూ ప్రోత్సాహాన్ని, అవకాశాలను కల్పిస్తుందని ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాల వివరాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. స్వయం ఉపాధికి తగిన ప్రోత్సాహం, స్వయం సహాయక సంఘాల పెంపుదల, విద్య, ఆరోగ్యం వంటి అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.1992 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం డ్వాక్రా పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగు పథకంగా నామకరణం చేసి దాన్ని కొనసాగించాలని, 2004 నుండి 2014 వరకు ఐకేపీగా నామకరణం చేసి మహిళల అభ్యున్నతికి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే వంశీకృష్ణ కొనియాడారు. 2014 నుండి 2023 వరకు గత ప్రభుత్వం హయాంలో మహిళల సంక్షేమం పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన చెప్పారు. ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం నల్లమల్ల ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు వంట గ్యాస్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును, మహిళల పేర్లు పైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని చెప్పారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని 254 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14.22 కోట్ల రూపాయల చెక్కును,2568 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 3.03 కోట్ల రూపాయల చెక్కును, ఐదుగురు సభ్యులకు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును, 28 మంది సభ్యుల 17.40 లక్షల రూపాయల లోన్ బీమా చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అదనపు కలెక్టర్ అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్ స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు అత్యంత సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

**-నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఏమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో**

**-బి ఆర్ యస్ పార్టీలోకి భారీ చేరికలు**





జులై 20 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని...స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఏమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు.అశ్వారావుపేట(మండలం), నారంవారిగూడెం(కాలనిలో) సుమారు 40 కుటుంబాలు బి ఆర్ యస్ పార్టీలో చేరారు..(కుప్పల కృష్ణ,సంగ రాంబాబు,ఎదిరాజు రాంపండు,దానం రటాలు,ముప్పిడి కృష్ణ వేణి,నిరజమ్మ తదితర కుటుంబాలు). ఈ సందర్భంగా వారందరికీ మాజీ ఏమ్మెల్యే మెచ్చా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల అంటే సుమారు 2సం.కావస్తున్న మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.తులం బంగారం ఊసే లేదని...కెసిఆర్ కిట్,న్యూట్రీషియన్ కోట్లను శాశ్వతంగా ఆపేసి ఎంతో మందికి అన్యాయం చేశారని..కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నేను వెళ్ళి ఏది అడిగినా వెంటనే మంజూరు చేసి ఇచ్చారని అందులో భాగంగానే అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి,డయాలసిస్ సెంటర్,ఆర్ టి ఓ, ఆఫీస్,డిగ్రీ కళాశాల,సెంట్రల్ లైటింగ్, దమ్మపేటలో కోర్టు,సెంట్రల్ లైటింగ్,10 పడకల ఆసుపత్రి భవనం,ములకలపల్లిలో సెంట్రల్ లైటింగ్,పీహెచ్, భవనం,అనేక బ్రిడ్జిలు, అన్నపురెడ్డిపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో అభివృద్ధి పనులు ఉన్నాయని...అధికారంలోకి వచ్చి 18నెలలు అవుతున్నా మీరు చేసింది ఏంటో ఒక్కటైనా చెప్పాలని... చెప్పకపోగా ఇటీవలే అశ్వారావుపేట వచ్చిన మంత్రి గారు సైతం సెంట్రల్ లైటింగ్ పనులు వారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అబద్ధాలు చెప్పడం విడ్డూరంగా ఉందని..18నెలల అవుతున్న ఆ పనులు చేపించలేని కాంగ్రెస్ వారు ఇలా అబద్ధాలు చెప్పడం వారి విజ్ఞతకే ఆది వదిలేస్తున్నానని.దుమ్ము ధూళితో అశ్వారావుపేట ప్రజలు నరకం చూస్తున్నారని..కాంగ్రెస్ నీ ఎందుకు గెలిపించాంరా బాబు అని తలలు పట్టుకుంటున్నారని.బి ఆర్ యస్ ప్రభుత్వంలో అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా 26వేల ఎకరాలకు పొడు భూమి పట్టాలు ఎకరానికి 5000/- రూ రైతు బంధు జమ చేసి ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఎకరాలకు పోడు భూమి పట్టాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు..గత పది సం.లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని 2021 లో కూడా నూతన రేషన్ కార్డులను %దీ=హా% పార్టీ ఇచ్చామని...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే ఒక సమావేశంలో మా నాయకులకు సవాలు విసిరితే ఆ సవాలును స్వీకరించిన కెటిఆర్ గారు చర్చించడానికి వస్తె సవాలు చేసిన ముఖ్యమంత్రి రాకుండా ఆగమేఘాల మీద ఢిల్లీ పారిపోయారని.యువకుల నుంచి వృద్ధుల వరకు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నారని వారందరూ కూడా మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ఎదురు చూస్తున్నారని.అందులో భాగంగానే నేడు 40కుటుంబాలు బి ఆర్ యస్ పార్టీలో చేరారని.ఇది ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో ఇంకా చాలా మంది వస్తారని.త్వరలో అన్ని గ్రామాల్లో పర్యటనలు...సమావేశాలు పెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మండల బి ఆర్ యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న బాబు,మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఫణీంద్ర,కాసాని చంద్రమోహన్, సత్యవరపు సంపూర్ణ,జె శ్రీరామ్ మూర్తి,మాజీ సర్పంచ్ లు నారం రాజ్ శేఖర్,నరం రాధ,వెూటూరి మోహన్,గణేష్,దుర్గారావు,తాళం సూరి,నక్క రాంబాబు,ధర్మ, చిప్పినపల్లి శ్రీను,వెంకన్న,చిన్నబ్బాయి,దేరంగుల శ్రీను,తగరం హరి,అమీర్ తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్**

నాగర్ కర్నూల్ జూలై 20(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని హేమంత్ న్యూరో, గాయత్రి ప్రైవేట్ ఆస్పత్రులు అనవసరంగా టెస్టులు, స్కానింగ్లు చేస్తూ పేద ప్రజలను దోపిడీ చేస్తున్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ అన్నారు ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులతో ఓపి ఫీజులు రూపాయలు 500, 600 వసూలు చేస్ అన్నారు పేద ప్రజలు అనారోగ్యం పాలై ప్రైవేట్ ఆస్పత్రికి వస్తే ఆస్తుల అమ్ముకునే పరిస్థితి కల్పిస్తున్నారని ఉన్న జబ్బు కంటే అనేక కొత్త కొత్త జబ్బులు చెప్పి భయభ్రాంతులకు గురిచేసి లేనిపోని చికిత్స చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు హేమంత్ న్యూరో గాయత్రి హాస్పిటల్ ఇవే పనిగా పెట్టుకున్నాయని అన్నారు ఈ ఆస్పత్రులలో ఇన్ పేషెంట్లు ఉన్న కనీసం ఫైర్ సేఫ్టీ లేదని అన్నారు జిల్లా వైద్యాధికారి పర్యవేక్షించి




చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు సత్యనారాయణ క్రాంతి,రామ్ తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం మంజూరు సీఎం రేవంత్ రెడ్డి హామీ.

-పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి



రాయపర్తి జులై 20 (వుదయం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి తో విశేషంగా చర్చించారు.ప్రత్యేకంగా పాలకుర్తి నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు కావాలన్న అభ్యర్థనను సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే , పాలకుర్తి నియోజకవర్గం లో యువత ఎక్కువగా ఉన్నందున, అది స్థానిక యువత కోసం, క్రీడా అభివృద్ధి కోసం ఎంతో అవసరమని వివరించారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మంజూరు చేస్తాను అంటూ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం స్పందనపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ప్రజల తరపున ముఖ్యమంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది మా నియోజకవర్గానికి ఎంతో ప్రోత్సాహాన్నిచ్చే ముందడుగు" అని పేర్కొన్నారు.

# మిర్జంపేట రహదారి.నాటు పొలం లా మారి, నడవలేని దుస్థితి!




పెద్దపల్లి జిల్లా: జూలై 20 (వుదయం ప్రతినిధి): కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి కిస్టంపేట మిర్జంపేట మధ్య ప్రధాన రహదారి వ్యవసాయ నాటుపొలం మాదిరిగా మట్టిలో కలిసిపోయి, పూర్తిగా నాశనమైందని మండిపడ్డారు బీజేపీ నాయకులు. ఈ రహదారి దుస్థితిపై శుక్రవారం వారు నిరసన చేపట్టారు. 25 ఏళ్ల క్రితం గుజ్జుల రామకృష్ణ రెడ్డి చొరవతో నిర్మితమైన ఈ రోడ్ అప్పటి నుండి ఎలాంటి అభివృద్ధి చూడక నిర్లక్ష్యానికి నిదర్శనంగా మిగిలిందని పేర్కొన్నారు. నడవలేని స్థితిలో ఉన్న రహదారిపై బస్సులు రాకపోకలు నిలిపివేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలి బస్సు ప్రమాదం నుంచి డ్రైవర్ బతికిన సంఘటనను గుర్తుచేస్తూ, ఇకపై బస్సు నడపమని డ్రైవర్ చెప్పినట్టు తెలిపారు. బంధువులు, గ్రామస్తులు ఈ మార్గంలో జారి పడుతున్నారని, గాయాల పాలవుతున్నారని వివరించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసి రోడ్డు మరమ్మతులు చేయాలని, బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని, రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.

# బిక్షపతి గౌడ్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



జులై 20( వుదయం ప్రతినిధి ) : భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం ముత్తి రెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె బిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యం తో ఆస్పత్రి లో చికిత్సపొంది వైద్యుల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు.ఆదివారం అతనిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి దైర్యం చెప్పడం జరిగింది. తదుపరి చికిత్స కొరకు నిమ్స్ వైద్యులతో మాట్లాడి వైద్యం అందేలా చూస్తామని అధైర్య పడకుండా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, స్థానిక గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, రామకృష్ణ, ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మగాని బిక్షపతి, బొడిగె కిష్టయ్య, బచ్చె రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, బొడిగె మధు, బచ్చె లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పీట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈగలు - దోమలు ప్రజల ప్రాణాలతో చెలగాటం రక్తం తాగుతున్నాయని రాజమౌళి పై ప్రజల ఆందోళన!



పెద్దపల్లి జిల్లా: జూలై 20 (ఉదయం ప్రతినిధి) : వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచీ దోమల దాడులు ఊహించని రీతిలో పెరిగాయి. గ్రామాల్లోనే కాదు, పట్టణాల్లో కూడా రాత్రింబగళ్లు ఈగలు, దోమలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలతో ఆసుపత్రులు నిండిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజల కళ్లెదుట కనిపిస్తున్న కారణం ఎవరో కాదు ం దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి. "ఈగ సినిమా వచ్చినప్పటి నుంచే ఇవి మనపై ప్రతీకారం తీర్చుకుంటున్నట్టు ఉంది. ఒక్కసారి చంపితే సరిపోదు, వేరే రూపాల్లో తిరిగి వస్తున్నాయి. ఇవి కేవలం దోమలు కావు, సినిమా పాత్రలు" అంటూ స్థానికులు విసుగు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు నిద్ర కోల్పోతున్నాం, మరోవైపు రక్తాన్ని కోల్పోతున్నాం. రాత్రిళ్లు ఫ్యాన్లు వేసినా, దోమ దూదాలు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ఈ పరిస్థితికి నిరసనగా పట్టణానికి చెందిన కొంతమంది యువకులు పోలీస్ స్టేషన్ ఎదుట వినూత్నంగా ఆందోళన చేపట్టారు. "ఈగ సినిమా ప్రభావమే ఇది. రాజమౌళిపై కేసు వేయాలి. ప్రజల రక్తంతో సినిమాల ఊహలు నిజం అవుతుండటం విడ్డూరం కాదు'' అంటూ నినాదాలు చేశారు. "ఈగల్లో ఎవరి ఆత్మ ఉందో తెలియదు గానీ, మన మీద మాత్రం తీరిక లేకుండా ప్రతీకారం తీర్చుకుంటున్నాయి. ఇది దోమల కాలం కాదు... రాజమౌళి తీసిన సినిమా భాగమై పోయిన కాలం'' అని ఓ వృద్ధుడు వాపోయాడు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులు చెప్తున్నప్పటికీ, ప్రజల్లో మాత్రం భయం, ఆగ్రహం కలగలిపిన పరిస్థితి. రోజుకో ప్రాంతంలో వ్యాధులు, మరొకచోట ఆందోళనలు %–% ఈ రెండు కలిసి దోమలపై కాక, రాజమౌళిపై నిందలు కూర్చే స్థితి తీసుకువచ్చాయి. ప్రతీరోజూ రాత్రిపూట "ఈగ" సినిమా నిజంగా జీవితం లోకి వచ్చిందేమో అనే అనుమానంతో ప్రజలు బెదిరిపోతున్నారు. రక్తం మాత్రమే కాదు, నిద్ర కూడా తాకట్టు పెట్టాల్సిన దుస్థితిలో ఉన్నారు.

# కవ్వాల్ లో ఇందూర్ పోచమ్మ తల్లి బోనాలు



జన్నారం, జూలై 20(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఇందూర్ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం రోజున కవ్వాల్ గ్రామంలో ఇందూర్ పోచమ్మ అమ్మవారికి భక్తులు, మహిళలు బోనాలను నైవేద్యంగా సమర్పించి వర్షాలు సమృద్ధిగా పడి చెరువుల కుంటల నిండి రైతులకు పంటలు పండించాలని కోరుతూ బోనాలు తీసి మొక్కలు తీర్చుకున్నారు..గ్రామాలలో ప్రజలు ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్లకు బోనాలను సమర్పించారు.మరి కొన్ని గ్రామాలలో ప్రజలు సమీప అటవీ ప్రాంతాలకు యందు వనభోజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోష గౌడు కాశీరాం శేషరావు, సక్రు నాయక్,మల్లేష్,లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల.



పరకాల జులై 20 (వుదయం ప్రతినిధి: పరకాల మండలం అలియాబాద్ మాజీ ఉపసర్పంచ్ డ్యాక. శ్రీనివాస్ రావు తండ్రి గ్రామ (మొదటి) మాజీ సర్పంచ్ డ్యాక సాంబయ్య ఆదివారం మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. అతడి మృతికి కారణాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి తో పాటు పరకాల బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్,రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, మోర్తాల చందర్ రావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి జులై 20( వుదయం ప్రతినిధి ) :మండలం గన్నారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు మొకటి సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ దశ దిన కర్మ కార్యక్రమం సందర్భంగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్లు సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు ఉల్లెంగల సుధాకర్, పెద్దాపురం, సునీల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిడాం శంభు 7వ వర్ధంతి



కాసిపేట జులై 20 (వుదయం విలేకరి) మొదటి తరం నాయకుడు తుడుందెబ్బ వ్యవస్థాపకుడు కీర్తిశేషులు సిడాం శంభు 7 వ వర్ధంతి నీ పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా తుడుందెబ్బ మండల, జిల్లా, రాష్ట్ర నాయకుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు అనంతరం నాయకులు మాట్లాడుతూ తుడుందెబ్బ మొదటి తరం నాయకుడు తను జీవించి ఉన్నంత కాలం ఆదివాసి హక్కుల గురించి నిరంతరం పోరాటం చేస్తూ ఆదివాసి లకు అడవి పై హక్కుల గురించి టి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి తో చర్చించి ఆర్వోఎఫ్ఆర్ చట్టాని తీసికొని రావడం జరిగింది అని అన్నారు అలాంటి ఉద్యమ నాయకుని ఆశయాలను నిరంతరము కొనసాగించాలని, కోరారు ఈ కార్యక్రమంలో ఆడ జంగు తుడుందెబ్బ రాష్ట్ర ఉపాద్యాక్షులు, పెంద్రం హన్మంతు తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు, కనక రాజు తుడుందెబ్బ జిల్లా ప్రదాన కార్యదర్శి, మడావి అన్నంత్ రావ్ తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,సంద్రా భూమన్న తుడుందెబ్బ మండల అద్యక్షుడు, ఆత్రం జంగు తుడుందెబ్బ మండల గౌరవ అధ్యక్షులు, సోయం సూరు, మడావి దర్మరావ్, కనక గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# శివాలయం పండితులుకు నూతన వస్త్రాలు బహుకరణ



అన్నపురెడ్డిపల్లి జూలై 21:( వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని నామవరం గ్రామంలో గల శివాలయానికి ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చినటువంటి వేద పండితులు అయిన గన్ శ్యామ్ పాండే కి పెంట్లం గ్రామ పెద్దలు హనుమత్ విజయ లక్ష్మణరావు నూతన వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ నుండి వచ్చి నామవరం గ్రామంలో వుంటూ భక్తులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న గన్ శ్యామ్ పాండే కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కొదుమూరి సత్యనారాయణ, కుమ్మరి కుంట్ల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి



భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (వుదయం ప్రతిని ):భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసి రెడ్డి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన చుంచుపల్లి మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది.ఆయనతోపాటు సంయుక్త కార్యదర్శిగా గనిగాళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా పొలమూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడంతోపాటు నెలకొన్న సమస్యలను జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆంగ్ల విద్య

-ఆంగ్ల విద్యలో ప్రాథమిక దశ నుంచే ప్రోత్సాహం
-శ్రీ చైతన్య స్కూల్ లో స్పెల్ బీ కార్యక్రమం



జగిత్యాల జులై20(వుదయం ప్రతినిధి): మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆంగ్ల విద్య నేర్చుకోవడం,మాట్లాడడం ఎంతో అవసరమని విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ఆంగ్ల విద్యపై పట్టుదల పెరిగేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ జగిత్యాల బ్రాంచ్ 1 ప్రిన్సిపల్ డా. సచిన్ అన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల విద్య నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఆదివారం విద్యార్థులకు స్పెల్ బి పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆంగ్ల విద్య నైపుణ్యాలను ప్రదర్శించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రశంసలను పొందారు . ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించిన స్పెల్ బి ప్రత్యేక ఆంగ్ల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థు ల మానసిక అభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడ తాయని పలువురు అభిప్రాయ పడ్డారు.

# పట్నంలో బోనమెత్తిన చెన్నారావుపేట మండలం లింగగిరి చిన్నారులు రాకం సాయిరీతిక, అకిరా



చెన్నరావుపెట. జూలై. 20. (వుదయం న్యూస్ ప్రతినిధి ) వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామానికి చెందిన రాకం రాశి రమేష్ ల కుమార్తెలు రాకం సాయిరీతిక,అకిరా లు పట్నం చింతల్ పోచమ్మ దేవాలయంలో బోనమెత్తి సందడి చేశారు.వారి వేషధారణను చూసి భక్తులంతా మంత్రముగ్ధులైనారు,వారు బోనం ఎత్తి చింతల్ పోచమ్మకు మొక్కులు చెల్లించే క్రమంలో తీసిన వీడియోలు ఫోటోలను చూసి చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో తమ గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు అలా చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వారి తల్లి దండ్రులు రాకం రాశి రమేష్, మేనమామ అత్తమ్మ నూనె అక్షయ రంజిత్ కుమార్ లు పాల్గొన్నారు

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఊరపోచమ్మ మహాలక్ష్మి ఐదు చేతుల పోచమ్మ తల్లులకు బోనాలు



కోరుట్ల జూలై 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రాంనగర్ లో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఊరపోచమ్మ మహాలక్ష్మి అమ్మవారికి ఐదు జతుల పోచమ్మ తల్లులకు డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ మాడవేణి నరేష్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు మాడవేణి సురేష్ కార్యవర్గ సభ్యులు గడ్డం అశోక్ దోప్పల రాజం దువ్వాక లింగన్న తోకల శ్రీనివాస్ కోలకాణి రాజు స్వప్న ఆశమ్మ లక్ష్మీ లాస్య నీల లక్ష్మీ వీణ ప్రసాద్ మహిళలు

# అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సు.

-గైనకాలజిస్టుల సదస్సులో ప్రసంగించిన డాక్టర్ స్వీటీ అనుప్ రావు



కోరుట్ల జూలై 20 (వుదయం ప్రతినిధి) ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్వీటీ అనుప్ రావు kuప్రసంగించే అవకాశం లభించింది మహిళలు పునరుత్పత్తి వ్యవస్థ పై ఆమె మాట్లాడిన అంశాలు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వైద్యులను ఆకట్టుకున్నాయి సుమారు 18 వేల మంది వైద్యులు పాల్గొన ఈ సదస్సులో కోరుట్ల సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వీటీ అనుప్ రావు కు ప్రసంగించే అవకాశం దక్కడం విశేషం అంతర్జాతీయ సదస్సులో కోరుట్ల డాక్టర్ %ఎబ% అవకాశం దకడంపై జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఐఎంఏ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు

# మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట,

-మహిళల అభ్యున్నతి లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుంది, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
-మహిళా అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి
-ఘనంగా మహిళా శక్తి సంబరాలు, బోనమెత్తిన మహిళలు



కల్వకుర్తి జూలై 20 (వు దయ0 ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏ పథకం మొదలుపెట్టినా ముందు మహిళలకే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే వంట గ్యాస్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే ఇస్తున్నామన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కరెంటు ఉత్పత్తి చేసేందుకు కూడా సోలార్ పవర్ ప్లాంట్లు ఇచ్చిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి సంబరాలు నేడు పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో 5000 మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా బ్యాంకులో రుణాలు పొంది,వివిధ రకాల వ్యాపారాల్లో రాణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా విద్యార్థులకు సరైన కొలతలతో యూనిఫామ్ విద్యార్థులు ధరించడం మహిళల పనులకు నిదర్శనం అని కలెక్టర్ ఈ సందర్భంగా కొనియాడారు. నాగర్ కర్నూలు జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 77 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 80 వేల మంది రైతులతో 33 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి కోటి రూపాయల కమిషన్ ను మహిళా సంఘాలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలో మహిళా సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా నాలుగు ప్రదేశాల్లో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయడంతో నెలకు 5 లక్షల వరకు లాభాలను పొందే విధంగా ప్రభుత్వం మహిళలకు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులకు కూడా మహిళలే యజమానులు కాబోతున్నారని కలెక్టర్ తెలిపారు. ఇళ్లు నిర్మించుకునే స్తోమత లేని ఇందిరమ్మ లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పిస్తున్నామని పేర్కొన్నారు. మరింత మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో నమోదు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం లో 2500 రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు, 5800 మంది పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయడం జరిగిందని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని 57 స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 5.47 కోట్ల రూపాయల చెక్కును,1387 మంది స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 1.57 కోట్ల రూపాయల చెక్కును, 14 మంది సభ్యుల 6.88 లక్షల రూపాయల లోన్ బీమా చెక్కులను, కల్వకుర్తి నియోజకవర్గానికి మంజూరైన నూతన రేషన్ కార్డులను, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లు మహిళ స్వయం సహాయక సభ్యులకు అందజేశారు. అంతకుముందు మహిళా సంఘాల పలువురు మహిళలు తాము సాధించిన ఆర్థిక ప్రగతి, వ్యాపార అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పిడి రాజేశ్వరి, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, కల్వకుర్తి నియోజకవర్గం మండలాల తాహసిల్దార్లు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు, అత్యధిక సంఖ్యలో మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు పెన్షనర్లకు రీయింబర్స్ మెంట్ తిప్పలు తీర్చాలి

-తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్


జగిత్యాల జులై 20 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు వైద్య ఖర్చుల రీయింబర్స్ మెంట్ కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 20 వేల అప్లికేషన్లు వివిధ దశల్లో పెండింగ్ లో ఉండగా 250 కోట్ల రూపాయల మేర బకాయిలు చెల్లించాల్సి ఉన్నదని నిబంధనల ప్రకారం ఉద్యోగులకు 3 లక్షల రూపాయలు పెన్షనర్లకు 2 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చులు డీఎంఈ ఆమోదంతో తిరిగి చెల్లించాల్సి ఉండగా ఏడాదికిపైగా సమయం తీసుకోవడంతో క్యాన్సర్ కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు మరింత కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెడికల్ రీయింబర్స్ మెంట్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి బకాయిలను క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి ఆశోక్ రావు కె సత్యనారాయణ కోరుట్ల



అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ దేవేందర్ రావు ఉప్పుగల్ల మురళీధర్ నారాయణ కరుణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# గడి గురుజు ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు.

కోరుట్ల జూలై 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృషి వల్ల కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోరుట్ల మున్సిపల్ కార్యాలయానికి జీవో పంపిన రాష్ట్ర ప్రభుత్వం కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 పిట్లలోపు నూతన కట్టడాలకు ప్రభుత్వ అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడ్డి గురూజు ప్రజలు ఎమ్మెల్యేకి తెలియజేయగా స్పందించిన ఎమ్మెల్యే తేదీ 12 2 2025 రోజున ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి ఇట్టి విషయం తెలియజేయగా సానుకూలంగా స్పందించిన మంత్రి పూర్తి స్థాయిలో తెలుసుకొని ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడిగురుతూ ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారీ చేయవద్దని మున్సిపల్ కమిషనర్ కి తెలియజేశారు మిగిలిన ప్రాంతాల్లో అనగా 15 ఫీట్ల పరిధి దాటి ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకు జయేశ్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు ఈ విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థనను మన్నించి 15 పిట్ల పరిధి దాటిన ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ విషయం స్థానిక కోరుట్ల గడి గురించి కాలనీవాసులకు



తెలుపగా కాలనీవాసులు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి: ఎండి. రజాక్

-స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కాంట్రాక్టు కార్మికులు సిద్ధం
-ఐఎన్టియుసి యూనియన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జులై 20 (వుదయం ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పొంగులేటి క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలమురళి సూచనతో ఐఎన్టీయూసీ కాంట్రాక్టు కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టీయూసీ బలోపేతంతో పాటు రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కొత్తగూడెం పర్యటనలో ఇచ్చిన పిలుపు మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కష్టపడి పనిచేసి పార్టీకి అఖండ మెజారిటీతో విజయం అందించాలని దానికి అందరూ కలిసి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టిస్తున్న పొంగులేటి శీనన్న అందరికీ అండగా ఉంటాడని రాబోయే స్థానిక ఎన్నికల్లో దానికి అందరూ సిద్ధంగా ఉండాలని రజాక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా దండి సురేష్

-జిల్లా సహాయ కార్యదర్శిగా జమ్మల జితేందర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

మధిర,జూలై 20 (వుదయం ప్రతినిధి) : సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా దండి సురేష్ ,సహాయ కార్యదిర్శగా జమ్మల జితేందర్ రెడ్డి నియమితులయ్యారు.మధిర రెడ్డి గార్డెన్లో లో రెండు రోజుల పాటు జరిగిన పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా ఆదివారం జిల్లా కమిటీ ఎన్నికనునిర్వహించారు.కార్యదర్శి, సహాయకార్యదర్శితో పాటు 91 మంది కౌన్సిల్ సభ్యులు,29 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అయితే జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్ ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంబాలు జన్మించారు విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్ లో పనిచేసిన సురేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న సురేష్ జిల్లా 23వ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జితేందర్ రెడ్డి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో జన్మించారు విద్యార్థి యువజన ఉద్యమాలలో పనిచేసిన ఆయన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం జిల్లా రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు,వీరిద్దరు ఎన్నిక ఏకగ్రీవంగా



జరిగింది సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భాగం హేమంతరావు, మహమ్మద్ మౌలానా తదితరులు నూతన నాయకత్వాన్నిఅభినందించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు.

# నేతకానీలకు అన్ని రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం ఇవ్వాలి



పెద్దపల్లి, జూలై 20 (వుదయం ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్రంలో నేతకానిమహర్ కులస్తులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని, ఈ వర్గానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నాగేష్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి, శాలువాతో సన్మానించిన ఆయన, నేతకానిమహర్ కులస్తులు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల మందికి పైగా ఉన్నారని, వారిలో 80 శాతం మంది ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్నందున ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధిలో వెనుకబడిపోయారన్నారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్టు నేతకానీలకు కూడా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పొలాల అమావాస్య, సీతంపేట దీపావళి, బతుకమ్మ వంటి నేతకానీ సాంప్రదాయ పండుగలకు అధికార సెలవులు ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. చివరగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను %-% నేతకానీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించడం – వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# అంజీర్‌తో నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు..!



హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది.

అంజీర్ పండులో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తద్వారా దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు కూడా ఇది ఎఫెక్టీవ్ రెమిడీ. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారు నానబెట్టిన అంజీర్ తినండి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది ఎందుకంటే ఇందులో క్యాలరీలు తక్కువ. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం వంటి పోషకాలు రక్తపోటును నియంత్రిస్తుంది. తద్వారా మీ గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అంజీర్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ వ్యాధిగ్రస్థుకు మంచిది. ఇందులో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది ఎముకలకు బలం. నానబెట్టిన అంజీర్‌ను చిన్నారులకు పెట్టడం వల్ల పిల్లలకి చాలా ప్రయోజనాలు కలుగుతాయి. గర్భిణీలు కూడా వీటిని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం నుంచి బయట పడతారని నిపుణులు చెబుతున్నారు. అంజీర్ లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. మెగ్నీషియం, ఐరన్ వంటివి ఇందులో పుష్కలంగా ఉంటాయి.ఇవి కండరాలను బలంగా మార్చుతాయి. అంజీర్ తీసుకోవడం వల్ల ఫైబర్ బాగా ఎక్కువగా ఉంటుంది. పేగులకి మంచిది. జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి అంజీర్‌ను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షుగర్ ఉన్న వాళ్లు అంజీర్ తీసుకోవడం మంచిది. పొటాషియం ఇందులో ఎక్కువ మోతాదులో ఉంటుంది. హైబీపీని కంట్రోల్ చేయడానికి అంజీర్‌ను తీసుకోవడం మంచిది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఈ, విటమిన్ ఏ సమృద్ధిగా ఉంటుంది. చర్మ సమస్యలను నయం చేసి చర్మ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అంజీర్‌ను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉండొచ్చు. అలాగే యాక్టివ్‌గా కూడా రోజంతా ఉండడానికి సహాయం చేస్తుంది.

# ఈ ఆహారాలతో ఆరోగ్యం భద్రం..

ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇలాంటి సమయంలో తాగునీరు కలుషితం కావడం సర్వసాధారణం. ఈ కాలంలో పొరపాటున వ్యాధి సోకిన నీటిని తీసుకున్న మూత్రపిండాలు, కాలేయంపై ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో కామెర్లు వచ్చి అవకాశం అధికంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఏ బాక్టీరియా, వైరస్ త్వరగా ప్రభావితం కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. వీటిని ఆరోగ్యంగా ఉంచాలంటే ఎలాంటి మందులు తీసుకోవలసిన పని లేదు మంచి ఆహారం తీసుకుంటే చాలు. కిడ్నీని ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవడం ఎంతో ముఖ్యం. భారతీయ వంటల్లో ఉపయోగించే కొన్ని ఆయుర్వేద మూలికలను ఉపయోగిస్తే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. వర్షాకాలంలో వీటిని క్రమం తప్పకుండా ఉపయోగిస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మూత్రపిండాల కోసం పసుపు: మీ రోజువారీ ఆహారంలో పసుపు పొడితో చేసిన చట్నీని తీసుకోండి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎంజైమ్‌లు, కర్కుమిన్ అనే సమ్మేళనం కారణంగా శరీరంలో వాపు, నొప్పిని కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌లను నశింపజేస్తుంది. అయితే, ఎవరికైనా కామెర్లు వస్తే చికిత్స సమయంలో పసుపును తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి వైద్యపరమైన కారణాలు కూడా ఉన్నాయి. కానీ ఆరోగ్యంగా ఉండాలంటే మాత్రం ప్రతిరోజూ ఆహారంలో పసుపును తీసుకోవాలి. ఇది కామెర్లు వచ్చే ప్రమాదం నుంచి కాపాడుతుంది. వర్షకాలంలో భోజనం తర్వాత, మంచినీటిలో పసుపు కలిపి తీసుకోండి. ఇలా రోజుకు ఒకసారి మాత్రమే చేయండి. అల్లం తీసుకోవడం వల్ల కిడ్నీ ఆరోగ్యంగా ఉంటుంది: కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచాలంటే అల్లం కచ్చితం తీసుకోవాల్సిన ఆహారం. బ్లాక్ టీలో కొద్దిగా అల్లం కలిపి రోజూ తాగవచ్చు. చట్నీ, పప్పు, కూరగాయలు మీరు చేసుకొనే ప్రతి ఆహారంలో అల్లం ఉపయోగించండి. దీనిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కిడ్నీ ఆరోగ్యంగా ఉండాలంటే వెల్లుల్లిని తినండి: వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం శరీరంలో మంట, నొప్పి, ఇన్ఫెక్షన్‌కు కారణమయ్యే సూక్ష్మ జీవులను నిరోధిస్తుంది. అందువల్ల పప్పు, కూరగాయలు, చట్నీలో వెల్లుల్లిని కచ్చితంగా ఉపయోగించండి. మీరు తెలియక వ్యాధి సోకిన ఆహారం లేదా నీరు తీసుకుంటే మీ శరీరం నుండి విషాన్ని ఫిల్టర్ చేయడంలో వెల్లుల్లి సహాయపడుతుంది.

## బిజినెస్

## ఎస్‌బీఐకి వరల్డ్ బెస్ట్ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డు




**న్యూఢిల్లీ:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. 2025 సంవత్సరానికి గాను గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్ నుంచి ప్రపంచంలోనే అత్యుత్తమ కన్స్యూమర్ బ్యాంక్ అవార్డును గెలుచుకుంది. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్స్, బ్యాంకర్స్, విశ్లేషకుల నుంచి సేకరించిన వివరాలను మదింపు చేయటంతో పాటు సమగ్ర పరిశోధన, విశ్లేషణ ఆధారంగా ఎస్‌బీఐని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు గ్లోబల్ ఫైనాన్స్ వెల్లడించింది. కాగా బ్యాంక్ అభివృద్ధి వ్యూహానికి ఖాతాదారుల అనుభూతి మూలస్తంభమని ఎస్‌బీఐ చైర్మన్ సీ. శ్రీనివాసులు శెట్టి ఈ సందర్భంగా అన్నారు. ఖాతాదారులకు మరింత చేరువయ్యేందుకు ఎప్పటికప్పుడు కొత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ అవార్డు ఖాతాదారుల సేవలకు తమను మరింత కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఈ ఏడాది అక్టోబరు 18న అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే కార్యక్రమంలో ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి ఈ అవార్డును అందుకోనున్నారు.

## పోస్టాఫీసులు వరుసగా మూడు రోజులు బంద్



దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని పలు పోస్టాఫీసులు మూడు రోజులపాటు తాత్కాలికంగా మూతపడ్డాయి. డిజిటల్ ఎక్సలెన్స్, జాతి నిర్మాణం దిశగా నెక్స్ట్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తపాలా శాఖ ప్రకటించింది. ఇందులో భాగంగా తిరుపతి డివిజన్ లోని అన్ని పోస్టాఫీసుల్లో ఈ నెల 22న అప్ గ్రేడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్ఫామ్‌కు అవాంతరాలు లేకుండా సురక్షితంగా మారడానికి వీలుగా జూలై 19 నుండి 21 వరకు ప్రణాళికాబద్ధమైన డౌన్‌టైమ్ అమలు చేస్తున్నారు. దీంతో ఆయా రోజుల్లో పోస్టాఫీసులలో ఎటువంటి ప్రజా లావాదేవీలు జరగవని పోస్టాఫీసుల సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ సయిదా తన్వీర్ ఒక ప్రకటనలో తెలిపారు. డేటా మైగ్రేషన్, సిస్టమ్ ధృవీకరణలు, కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త సిస్టమ్ సజావుగా, సమర్థవంతంగా లైవ్ లోకి వెళ్లేలా చూసుకోవడానికి సేవల తాత్కాలిక నిలిపివేత అవసరమని వివరించారు. మెరుగైన వినియోగదారు అనుభవం, వేగవంతమైన సర్వీస్ డెలివరీ, మరింత కస్టమర్ ఫ్రెండ్లీ ఇంటర్ఫేస్‌ను అందించడానికి ఏపీటీ అప్లికేషన్‌ను రూపొందించారు. నెక్స్ట్ జనరేషన్ ఏపీటీ అప్లికేషన్ అమలులో భాగంగా జూలై 21న తెలంగాణలోని రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి-భువనగిరి జిల్లాలు మినహా అన్ని పోస్టాఫీసుల్లో ఎలాంటి లావాదేవీలు జరగవని అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (టెక్-ఆపరేషన్స్) నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా..
# అయితే ఇవి తప్పక తెలుసుకోండి



మన దేశంలో బంగారు ఆభరణాలకు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**బంగారంపై ఎంతవరకు రుణం పొందవచ్చు..?**

బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ %వాఎ% నిష్పత్తి గరిష్టంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్టంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయి.

**రుణ చెల్లింపు నిబంధనలు**

బంగారంపై రుణం తీసుకునే ముందు, వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, చెల్లింపు నిబంధనలు, ప్రాసెసింగ్ ఫీజులు తదితర వివరాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆకర్షణీయమైన ఆఫర్‌కు ఆకర్షితులయ్యే ముందు, దానిలోని ప్రతి లైన్‌ను జాగ్రత్తగా చదవాలి. కొన్నిసార్లు కొన్ని పథకాలు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ వాటికి హైడింగ్ చార్జెస్ ఉంటాయి. కొన్నిసార్లు వడ్డీ పెరుగుతుంది. ఒక రోజు ఆలస్యమైతే భారీ జరిమానాలు ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా విశ్వసనీయ రుణదాత నుంచి రుణం తీసుకోవాలి. తక్కువ వడ్డీ రేట్లకు ఆకర్షితులై మోసపోవద్దు. చౌకగా కనిపించేది ఎల్లప్పుడూ చౌకగా ఉండదు.

**రుణం తీసుకున్న తర్వాత ధర మారితే..**

బంగారం ధరలు నిత్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. ధరల్లో కొద్దిగా తేడా ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ ధరల్లో భారీగా మార్పు జరిగితే మాత్రం మీరు తీసుకున్న లోన్‌పై ప్రభావం పడుతుంది. బంగారం ధర అధికంగా పెరిగితే మీరు అదే బంగారంపై మరి కొంత అదనంగా రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర అధికంగా తగ్గితే మీరు తీసుకున్న లోన్ మొత్తంలో అసలు కొంత చెల్లించాల్సి వస్తుంది.

## మ్యూచువల్ ఫండ్స్‌లోకి మరో కొత్త కంపెనీ.. సెబీ నుంచి లైసెన్స్




ద వెల్త్ కంపెనీ అస్సెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ ప్రైవేటు లిమిటెడ్ (పాంటోమ్యాథ్ గ్రూప్ సంస్థ) మ్యూచువల్ ఫండ్స్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా సెబీ నుంచి తుది ఆమోదం పొందినట్టు ప్రకటించింది. దీంతో రూ.74 లక్షల కోట్ల మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమలోకి 'ద వెల్త్ కంపెనీ మ్యూచువల్ ఫండ్' పేరుతో అధికారికంగా ప్రవేశించడానికి మార్గం సుగమం అయినట్టు తెలిపింది. సెబీ నుంచి సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఈ నెల 18న మంజూరైనట్టు పేర్కొంది. సాధారణంగా ప్రైవేటు ఈక్విటీ మార్కెట్లో కనిపించే డేటా ఆధారిత పరిశోధన, వినూత్నమైన బోటమ్ అప్ విధానాలను తమ మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్టర్లకు అందించనున్నట్టు తెలిపింది.

**హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ లాభం జూమ్**

ప్రయివేట్ రంగ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ(ఏఎంసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025%-%26) తొలి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. ఏప్రిల్-జూన్(క్యూ1)లో నికర లాభం 24 శాతం ఎగసి రూ. 748 కోట్లను తాకింది. గతేడాది(2024-25) ఇదే కాలంలో కేవలం రూ. 604 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 25 శాతం జంప్‌చేసి రూ. 968 కోట్లకు చేరింది. గత క్యూ1లో రూ. 775 కోట్ల ఆదాయం నమోదైంది. కంపెనీ నిర్వహణలోని సగటు ఆస్తుల విలువ(ఏయూఎం) రూ. 6.71 లక్షల కోట్ల నుంచి రూ. 8.3 లక్షల కోట్లకు బలపడింది.

# భారత్ నుంచి ఏడుగురు.. సచిన్‌కు నో ప్లేస్

## స్పోర్ట్స్



టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ రసవత్తరంగా సాగుతోంది. ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీలో భాగంగా లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య జట్టు గెలిస్తే.. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ తొలిసారి విజయబావుటా ఎగురవేసింది. అయితే, లార్డ్స్‌లో ఆఖరి వరకు పోరాడిన గిల్ సేనకు చేదు అనుభవమే మిగిలింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉండగా.. మాంచెస్టర్‌లోనూ తొలిసారి గెలిచి సిరీస్‌ను సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

**అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్**

ఇక ఈ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు కామెంటేటర్ వ్యవహరిస్తున్న టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర ఎంపికతో ముందుకు వచ్చాడు. ఇరుజట్ల నుంచి 21వ శతాబ్దానికి గానూ తన అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌ను ప్రకటించాడు.

**దిగ్గజాలకు నో ప్లేస్**

అయితే, ఇందులో దిగ్గజ బ్యాటర్ సచిన్ టెండుల్కర్‌తో పాటు గౌతం గంభీర్, మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మలకు మాత్రం పుజ్జీ చోటివ్వలేదు. అదే విధంగా.. ఇంగ్లండ్ లెజెండరీ ఆటగాళ్లు సర్ అలిస్టర్ కుక్, జేమ్స్ ఆండర్సన్ లను కూడా పుజారా పట్టించుకోలేదు. ఇక తన కంబైన్డ్ జట్టుకు ఓపెనర్లుగా అలెక్ స్టెవార్ట్, రాహుల్ ద్రవిడ్‌లను ఎంచుకున్న పుజారా.. వన్‌డౌన్‌లో జో రూట్‌ను ఆడిస్తానని తెలిపాడు.

**భారత్ నుంచి ఏడుగురు**

మరోవైపు.. మిడిలార్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లిని ఎంపిక చేసుకున్న ఈ వెటరన్ బ్యాటర్.. ఐదో స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్‌ను ఎంపిక చేసుకున్నాడు. అదే విధంగా.. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా ఆటగాళ్లకే పుజారా పెద్ద పీట వేశాడు. పేస్ దళంలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీలకు చోటిచ్చిన పుజారా.. స్పిన్ విభాగంలో ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లకు స్థానం కల్పించాడు. ఇంగ్లండ్ నుంచి ఇద్దరు సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు ఆండ్రూ ఫ్లింటాఫ్, బెన్ స్టోక్స్‌లను పుజారా ఎంపిక చేశాడు. మొత్తంగా టీమిండియా-ఇంగ్లండ్ 21వ శతాబ్దపు అత్యుత్తమ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో నలుగురు ఇంగ్లండ్ ఆటగాళ్లకు మాత్రమే పుజారా చోటివ్వడం విశేషం. పన్నెండో ఆటగాడిగా మాథ్యూ హోగర్డ్‌ను పుజ్జీ ఎంచుకున్నాడు.

**ఎదురుచూపులే మిగిలాయి**

కాగా టీమిండియా తరఫున ఇప్పటి వరకు 103 టెస్టులు ఆడిన పుజారా 7195 పరుగులు సాధించాడు. ఇందులో 19 శతకాలు, 3 డబుల్ సెంచరీలు ఉన్నాయి. ఇక ఐదు వన్డేల్లో కలిపి 51 పరుగులు మాత్రమే చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. ఐపీఎల్‌లో 30 మ్యాచ్‌లలో కలిపి 390 రన్స్ చేశాడు. చివరగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్-2023 ఫైనల్ ఆడిన పుజారా.. టీమిండియాలో పునరాగమనం కోసం ఎదురుచూస్తున్నాడు. అయితే, యువ ఆటగాళ్లతో పోటీలో అతడు పూర్తిగా వెనుకబడ్డాడు.

పుజారా ఎంచుకున్న 21వ శతాబ్దపు భారత్- ఇంగ్లండ్ కంబైన్డ్ టెస్టు ప్లేయింగ్ ఎలెవన్ అలెస్ స్టెవార్ట్ (వికెట్ కీపర్), రాహుల్ ద్రవిడ్, జో రూట్, విరాట్ కోహ్లి, వీవీఎస్ లక్ష్మణ్, బెన్ స్టోక్స్, ఆండ్రూ ఫ్లింటాఫ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ, జస్‌ప్రీత్ బుమ్రా, మాథ్యూ హొగర్డ్

## టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయిన అర్జున్..
## ప్రజ్ఞానందకు ఓదార్పు విజయం



ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి పోరాటం ముగిసింది. తొలి రౌండ్ నుంచి సంచలన విజయాలతో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లిన ఈ యువకెరటం టైటిల్‌కు అడుగు దూరంలో ఆగిపోయాడు. ఈ టోర్నీలో సెమీస్‌కు చేరిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించిన తెలంగాణ కుర్రాడు అర్మేనియాకు చెందిన లెవాన్ అరోనియన్ చేతిలో అనూహ్యంగా కంగుతిన్నాడు. లాస్ వేగాస్ వేదికగా శనివారం జరిగిన పోరులో గట్టిగానే పోరాడిన అర్జున్ ప్రత్యర్థిని నిలువరించలేకపోయాడు. తొలి గేమ్‌లో అవకాశాలు వచ్చినప్పటికీ సద్వినియోగం చేసుకోలేక 0-2తో ఓటమి పాలయ్యాడు. వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి టైటిల్‌పై ఆశలు రేపిన ప్రజ్ఞానంద క్వార్టర్స్‌లోనే వెనుదిరిగిన విషయం తెలిసిందే. ప్రపంచంలోని గ్రాండ్‌మాస్టర్లు హోరాహోరీగా తలపడుతున్న ఈ టోర్నీలో ప్రజ్ఞానంద మరో విజయం సాధించాడు. సెమీస్ అవకాశం చేజార్చుకున్న అతడు మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో అదరగొట్లాడు. తనమార్క్ ఆటతో విన్సెంట్ కెయ్‌మర్(జర్మనీ)ని మట్టికరిపించాడు ప్రజ్ఞానంద . నల్లపావులతో ఆడిన భారత స్టార్ తొలి రౌండ్‌ను డ్రాగా ముగించాడు. ఆ తర్వాతి రౌండ్‌లో అంతుచిక్కని విధంగా ఆడుతూ 1.5-0.5తో ప్రత్యర్థిని ఓడించాడు. మరోవైపు నార్వే దిగ్గజం కార్ల్‌సన్ కూడా విక్టరీ కొట్టాడు. ఉజ్బెకిస్థాన్ ప్లేయర్ జవోఖిర్ సిందారవోపై అద్భుత విజయంతో మూడో స్థానం రేసులో నిలిచాడు.

## ఐపీఎల్ సొమ్ముతో ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్‌కు ఊపిరి..
## 60 వేల కోట్లు సమకూరేనా..?




టీ20 ఫార్మాట్‌ను కొత్త పుంతలు తొక్కించిన ఐపీఎల్‌ను మించిన లీగ్ ప్రపంచంలోనే లేదని చెప్పొచ్చు. మన దేశంలోనే కాదండోయ్.. విదేశాల్లోనూ సిస్టర్ ఫ్రాంచైజీలతో పొట్టి క్రికెట్‌ను శాసిస్తున్నారు ఐపీఎల్ జట్ల యజమానులు. ఈమధ్యే ఆర్థికంగా సతమతం అవుతున్న ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ కు ఊపిరిలూదేందుకు వీరంతా సిద్ధమయ్యారు. 'ది హండ్రెడ్ లీగ్'లో జట్లలో వాటాను కొనుగోలు చేసి తమ సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఐపీఎల్ జట్లు తమతో చేయి కలిపిన వేళ రూ.60 వేల కోట్ల ఆదాయంపై కన్నేశారు హండ్రెడ్ లీగ్ నిర్వాహకులు. ఇంగ్లండ్‌లోని చిన్న చిన్న కౌంటీ క్లబ్‌లు ఆర్థిక వనరుల కోసం ఈసీబీ మీదనే ఆధారపడుతుంటాయి. ఈ నేపథ్యంలో ది హండ్రెడ్ లీగ్‌లో జట్లలో వాటాదారుగా చేరడంతో ఐపీఎల్ ఫ్రాంచైజీల పరిధి పెరగడం అటుంచితే.. ఇంగ్లండ్ క్లబ్ క్రికెట్ పురోగతికి ఈ ఒప్పందం ఏ మేరకు ఉపయోగపడుతుంది అనే దానిపై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

ఎందుకంటే.. లియోనార్డ్ కర్టిస్ క్రికెట్ ఆర్థిక నివేదిక ప్రకారం ఇంగ్లండ్‌లోని మూడు ప్రధాన క్లబ్స్‌కు.. చిన్నాచితకా క్లబ్స్ మధ్య దూరం పెరుగూతూ వస్తోంది. సర్రే, ల్యాంక్‌షైర్, వార్విక్‌షైర్ క్లబ్స్‌కే 44 శాతం ఆదాయం సమకూరుతోంది. నార్తంప్టన్‌షైర్, లీసెస్టర్‌షైర్, డెర్బీషైర్ వంటి చిన్న క్లబ్స్ మాత్రం ఆదాయం లేక అల్లాడుతున్నాయి. ది హండ్రెడ్ లీగ్‌లో 8 జట్లను ఐపీఎల్ ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడంతో తమకు న్యాయం జరుగుతుందని ఇంగ్లండ్ క్లబ్స్ ధీమాతో ఉన్నాయి.

ఏ జట్టు వాటా ఎంతంటే..?

ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీకి ఓవల్ ఇన్విసిబుల్స్ జట్టులో 49 శాతం వాటాను దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నార్తర్న్ సూపర్ చార్జర్స్‌లో వంద శాతం వాటాను సొంతం చేసుకోగా.. సథర్న్ బ్రేవ్ జట్టులో 49 శాతం వాటాను ఢిల్లీ క్యాపిటల్స్ వశమైంది. మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులో 70 శాతం షేర్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఫ్రాంచైజీ కొనుగులో చేసింది. మిగతా నాలుగు జట్లకు అమెరికా పెట్టుబడిదారులు అండగా నిలిచారు.

## వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపిన పైలట్ల సంఘం..

# క్షమాపణలు చెప్పాలని డిమాండ్!

జూన్ 12 అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై విదేశీ మీడియా తప్పుడు వార్తలపై ఇండియన్ పైలట్ల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపింది. తప్పుడు కథనాలు ప్రచారం చేసినందుకు రెండు సంస్థలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఇండియన్ పైలట్ల సంఘం అధ్యక్షుడు ఎసీ రంధవా మాట్లాడుతూ తాము చట్టపరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ఆయా వార్తా కథనాలపై ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు నోటీసులు పంపినట్లు చెప్పారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశామన్నారు. సంస్థలకు పంపిన మెయిల్‌లో ధ్రువీకరించని సమాచారంతో ప్రమాదంపై పదే పదే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ తమకు తెలిసిందని పెలట్ల సంఘం పేర్కొంది. ఈ ప్రమాదం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపింది. అధికారికంగా నిర్ధారణ లేకుండా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు చేస్తూ మరణించిన పైలట్లదే తప్పు అని ఏ వార్తనైనా మీడియా సంస్థలు ప్రచారం చేయకూడదని పైలట్ల సంఘం పేర్కొంది. ఊహాజనిత సమాచారంతో వార్తలు ప్రచురించడం బాధ్యతారహితమైన చర్య అని, మరణించిన పైలట్ల ప్రతిష్టకు తీవ్రమైన, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతి చెందిన పైలట్లతో పాటు ప్రయాణికుల కుటుంబాలు తీవ్రంగా ఆవేదన గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రచురించిన వార్తపై వెంటనే సమీక్షించి సవరించాలని రాయిటర్స్‌కు సూచించింది. 'పైలట్లదే కారణం' అన్న ఏ విషయాన్ని అయినా తొలగిస్తూ




వివరణ ఇవ్వాలని పైలట్ల సంఘం రాయిటర్స్‌ను సూచించింది. ఈ విషయంలో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరించింది. ఎన్‌టీఎస్‌బీ బోర్డు ప్రకటనపై పైలట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంధవా హర్షం వ్యక్తం చేశారు. యూఎస్ ఫెడరల్ ఏజెన్సీ అయిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (%చీుూదీ%) ఇటీవలి విమా ప్రమాదం మీడియా కవరేజీని తీవ్రంగా తప్పుపట్టింది. ఎయిర్ ఇండియా 171 కూలడంపై వచ్చిన వార్తలన్నీ ఊహాజనితమైనవని ఎన్ఎస్‌బీటీ చైర్ జెన్నిఫర్ హొమెండి పేర్కొన్నారు. భారతదేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

# రూ.14లక్షల కోట్లతో..
# చైనా 'మెగా డ్యామ్' పనులు ప్రారంభం


ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా ప్రారంభించింది. శనివారం మొదలైన ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ పాల్గొన్నారు. టిబెట్‌లోని యార్లంగ్ జాంగ్బో (బ్రహ్మపుత్ర) నదిపై చేపడుతోన్న ఈ వివాదాస్పద ప్రాజెక్టు కోసం డ్రాగన్ దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్‌లు (సుమారు రూ.14లక్షల కోట్లు) ఖర్చు పెట్టనున్నట్లు అంచనా. ఈ ప్రాజెక్టుపై భారత్, బంగ్లాదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ డ్రాగన్ మాత్రం మొండిగా ముందుకు పోతున్నట్లు కనిపిస్తోంది. 'చైనా యాజియాంగ్ గ్రూపు' పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్టు బాధ్యతలు దీనికి అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉండనున్నాయి. టిబెట్‌లోని నైంగ్చీ నగరంలో.. భారీ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా దీన్ని చేపడుతున్నారు. ఈ విద్యుత్‌ను బయటకే సరఫరా చేయనున్నప్పటికీ స్థానిక అవసరాలకు కూడా కొంతమేర వినియోగించనున్నట్లు సమాచారం.

**ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టు..**

భారీ ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైనదిగా నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్-అవర్స్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన ప్రపంచంలో అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా మూడురెట్లు భారీది. బ్రహ్మపుత్ర నది 'గ్రేట్ బెండ్'గా పిలిచే భారీ వంపు ప్రాంతంలో రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. స్వల్పదూరంలో నిటారుగా పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశాలున్నాయి.

**భారత్ ఆందోళన వ్యక్తం చేసినా..**

హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు నది గమనంలో వంపు తిరిగే చోట ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు.



భారీ డ్యామ్ నిర్మాణం వల్ల ఇక్కడి భౌగోళిక ప్రదేశానికి, పర్యావరణానికి తీరని నష్టం కలగవచ్చనే అభిప్రాయాలున్నాయి. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.


**మొండిగా ముందుకు..**

దీనిపై భారత విదేశాంగ ఇటీవల స్పందిస్తూ.. ఈ ప్రాజెక్టుపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ నేపథ్యంలో తన నిర్ణయాన్ని సమర్థించుకున్న చైనా.. ఈ ప్రాజెక్ట్ విషయంలో అనేక శాస్త్రీయ అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని, భారత్, బంగ్లాదేశ్‌లపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపదని తెలిపింది. భారత్‌లో నదీ ప్రవాహంపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొంది.

## ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ రష్యా..

# 300కు పైగా డ్రోన్‌లతో దాడి

రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య కాల్పుల విరమణ కోసం ఒకవైపు మంతనాలు జరుగుతున్నాయి. అయినా ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా రష్యా సైన్యం ఉక్రెయిన్‌పై 300కు పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో విరుచుకుపడింది. ఈ దాడిలో అనేక ఉక్రెయిన్‌లో అనేక నివాస భవనాలు, ఆస్పత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు తెలిసింది. భవనాల శిథిలాల కింద అనేక మంది అమాయక ప్రజలు చిక్కుకున్నారని, వారిని బయటకు తెచ్చేందుకు భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది. రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లోని ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించింది. దాంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. అయితే ఈ యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర దేశాలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని ఎదుర్కోవడానికి ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా ఆయుధ సాయం చేస్తోంది. ఇందులోభాగంగా శనివారం కీవ్‌కు %వీ1ూ%1 అబ్రమ్స్ ట్యాంకులను



అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణమంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. కీవ్‌పై మాస్కో చేస్తున్న చట్టవిరుద్ధమైన, అనైతిక దండయాత్రకు వ్యతిరేకంగా తాము ఈ సాయాన్ని అందిస్తున్నామని ఆస్ట్రేలియా రక్షణ మంత్రి తెలిపారు.

## 2027 నాటికి మూడో అతి పెద్ద ఆర్థికశక్తిగా భారత్



**ఇంటర్నెట్ డెస్క్:** ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వచ్చే వారం యూకే పర్యటనకు మోదీ



**న్యూఢిల్లీ:** రెండు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వచ్చే వారం యూకే వెళ్లనున్నారు. జూలై 23 నుంచి 26 వరకు యునైటెడ్ కింగ్డమ్‌తోపాటు, మాల్దీవుల్లో మోదీ పర్యటిస్తారు. ఇందులో భాగంగా జూలై 23-24 తేదీల్లో యూకే వెళ్తారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అదేవిధంగా రక్షణ, భద్రతా రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించుకునేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌తో చర్చలు జరుపనున్నారు. మూడేండ్ల చర్చల ఫలితంగా గత మే నెలలో భారత్-యూకేల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిద్వారా యూకేలో భారతీయ వస్తుసేవలకు మార్కెట్ పెరగనుంది. అలాగే ఇండియాలో బ్రిటిష్ కంపెనీల ఉత్పత్తులు, సేవల లభ్యత అధికం కానుంది. ఎఫ్‌టీఏ వల్ల రెండు దేశాల్లో ఉద్యోగాలు, అభివృద్ధి రేటు, ఎగుమతులు పెరుగుతాయి. ఈ ఒప్పందంతో భారత్ నుంచి యూకేకు ఎగుమతి అయ్యే వివిధ రకాల సరకుల్లో 99శాతం వాటిపై సుంకాలు (టారిఫ్‌లు) రద్దవుతాయి. ఇక యూకే నుంచి భారత్ దిగుమతి చేసుకునే విస్కీ, కార్ల వంటి 90 శాతం ఉత్పత్తులపై సుంకాలు తగ్గనున్నాయి. యూకే పర్యటన అనంతరం ప్రధాని మోదీ మాల్దీవులకు చేరుకోనున్నారు. జూలై 25-26 తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 60వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్ పట్ల అనుసరించిన వ్యతిరేక వైఖరి కారణంగా గతేడాది ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత టర్కీ, చైనాల్లో పర్యటించారు. ఆ తర్వాత భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్టంభన తర్వాత ప్రధాని మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి.

## ఏకపక్ష ఆంక్షలను ఎప్పటికీ పాటించబోం

**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా ఇంధన దిగ్గజం రాస్‌నెఫ్ట్‌కు చెందిన భారత చమురు రిఫైనరీపై ఐరోపా సమాఖ్య (ఈయూ) ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే ఈయూ చర్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడం



మంచిది కాదని.. ముఖ్యంగా ఇంధన వాణిజ్య విషయంలో అలా చేయడం తగదని వ్యాఖ్యానించింది. ఏకపక్షంగా విధించే ఆంక్షలను భారత్ ఎప్పటికీ పాటించదని పేర్కొంది. దేశంలోని పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి వారికి ఇంధన భద్రతను అందించడం కేంద్ర ప్రభుత్వం ముఖ్య బాధ్యతగా అభివర్ణించింది. ఐరోపా సమాఖ్య తగ్గించిన ధరల పరిమితి ప్రస్తుతం బ్యారెల్‌కు 60 డాలర్లుగా నిర్ణయించింది. అంటే రష్యా తన ముడిచమురును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరలకే విక్రయించాల్సి వస్తుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద చమురు ఉత్పత్తిదారుగా రష్యా ఉంది. తాజా నిర్ణయంతో భారత్ లబ్ధి పొందనుంది. మన దేశం మొత్తం చమురు దిగుమతుల్లో రష్యా వాటా దాదాపు 40 శాతంగా ఉంది. మొదటిసారిగా భారత్‌లో అతిపెద్ద రాస్‌నెఫ్ట్ రిఫైనరీ కోసం ఫ్లాగ్ రిజిస్ట్రీని నియమిస్తున్నామని ఈయూ ఫారిన్ పాలసీ చీఫ్ కాజా కల్లాస్ పేర్కొన్నారు. తాము రష్యాపై కఠిన వైఖరితో ఉన్నామని.. ఇప్పటివరకు ఆ దేశంపై విధించిన బలమైన ఆంక్షల్లో ఇదీ ఒకటని కల్లాస్ వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్నందుకు క్రెమ్లిన్ యుద్ధ బడ్జెట్‌ను మరింత తగ్గిస్తున్నామని.. నిధులు అందకుండా రష్యా బ్యాంకులపై పరిమితులు విధిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే షాడో ఫ్లీట్ నౌకలపై ఆంక్షలు పెట్టినట్లు వెల్లడించారు. మరోవైపు రష్యాతో వాణిజ్య బంధాన్ని తెంచుకోకుంటే సుంకాలు విధిస్తామంటూ నాటో చీఫ్ చేసిన వ్యాఖ్యల పైనా ఇప్పటికే భారత్ ఘాటుగా స్పందించిన విషయం తెలిసిందే.



# చక్కని ఆరోగ్యం



## బరువును సులువుగా తగ్గించే చనాచాట్



కాలంతో పాటు మనిషి కూడా పరిగెత్తడంతో జీవన శైలిలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో చాలామంది సమయానికి ఆహారం తీసుకోకపోవడంతో పాటు, కంటి నిండ నిద్రకు దూరం అవుతున్నారు. దీని ప్రభావం ఆరోగ్యంపైన పడుతోంది. ఒత్తిడి కారణంగా అతిగా తినడం వల్ల కూడా అధిక బరువుకు దారి తీస్తోంది. ఈ రోజుల్లో చాలా మందిని కలవరపరుస్తున్న వాటిలో అధిక బరువు. అయితే అదనపు బరువు అనేది మనం రోజు తీసుకునే ఆహారం మీదే ముడిపడి ఉంటుందన్న విషయం మనకు తెలిసిందే. పాశ్చాత్య ధోరణికి అలవాటు పడిన నేటి సమాజం అధిక కొవ్వు పదార్థాలు ఉండే ఫాస్ట్ ఫుడ్‌లైన పిజ్జా, బర్గర్‌లకు బాగా అలవాటైపోయారు. ఆ తర్వాత సరైన వ్యాయమం లేకపోవడం, ఎక్కువ గంటలు కూర్చోనే పని చేయడం కూడా బరువుకు కారణం అవుతోంది. తీరా పెరిగిన బరువును తగ్గించుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. జిమ్‌ల్లో చెమటలు పట్టేలా వ్యాయామాలు చేసినా ఫలితం మాత్రం అనుకున్నంతగా కనిపించడం లేదని వాపోవడం చూస్తూనే ఉన్నాం.

అయితే మన దేశంలో ప్రాచీన కాలం నుంచే అందుబాటులో ఉన్న పప్పు ధాన్యాలు, చిక్కుళ్లలో ప్రొటీన్ పాళ్లు పుష్కలంగా ఉండి బరువు సమస్యను తగ్గించేందుకు దోహదపడుతాయన్నవిషయం చాలా మందికి తెలియదనే చెప్పాలి. ముఖ్యంగా చిక్కుళ్లలో చిక్‌పీస్(శనగలు), బఠానీ, సోయాబీన్స్ వంటివి బరువును తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటిని సంవృద్ధిగా తీసుకుని వంటిపై ఉన్న బరువును తేలిగ్గా వదిలించుకోవచ్చు.

చిక్కుళ్లలో ఒక రకమైన శనగల్లో(చిక్‌పీస్) ప్రొటీన్, ఫైబర్‌లు మెండుగా ఉండి బరువు తగ్గేందుకు దోహదపడుతుందని ఇటీవలే అమెరికాకు చెందిన ఓ ఆహార,న్యూట్రిషన్ సంస్థ తన సర్వేలో వెల్లడించింది. ఉదాహరణకు ఉడకబెట్టిన 100గ్రాముల చిక్‌పీస్‌లో 9గ్రా ప్రొటీన్స్,8గ్రా ఫైబర్, 2.6గ్రా ఫ్యాట్, ఐరన్‌లు ఉంటాయని నివేదికలో తెలిపింది. రోజు ఆహారంలో చనాచాట్‌ను తీసుకుంటే వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్ కొద్ది రోజుల్లోనే బరువును తగ్గించడంతో పాటు, బ్లడ్ లెవల్, షుగర్ పాళ్లను కంట్రోల్‌లో ఉంచేందుకు దోహదపడుతుంది. ఇంకెందుకు ఆలస్యం వెంటనే మార్కెట్‌కు వెళ్లి చిక్‌పీస్‌ను కొనుగోలు చేయండి, అధిక బరువును తగ్గించుకోండి.

## రోజూ ఓ అరటిపండు

అరటి పండు ఆరోగ్యానికి ఎంతో మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రతీ రోజు ఓ అరటి పండు తింటే అనేక వ్యాధులు పరార్ అవుతాయని సూచిస్తున్నారు.– అరటిలో పీచు పదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. జీర్ణ సమస్యలను తొలగించడానికి ప్రతిరోజూ అరటిపండు తినండి. శరీరానికి హిమోగ్లోబిన్, ఇన్సులిన్ కోసం విటమిన్–బి6 పుష్కలంగా అవసరం.

అరటిలో విటమిన్–బి6 ఎక్కువగా ఉంటుంది.– రక్తపోటుతో బాధపడేవారికి అరటి మెడిసిన్‌లా పని చేస్తుంది. రోజుకు ఓ అరటి తింటే బీపీ నియంత్రణలోకి వస్తుంది. కాబట్టి అరటిని మీ ఆహారంలో చేర్చుకోండి.– వ్యాయామం చేసే ముందు ప్రతిరోజూ ఒక అరటిపండు తినండి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.– అరటిలో ఇనుము అధికంగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడే వారు అరటిని తీసుకోవడం మేలు.– అరటిపండ్లు బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి. అరటి పండు తింటే మరే ఇతర ఆహారాన్ని తినడానికి ఆసక్తి ఉండదు. ఇది బరువు తగ్గించడానికి సహాయపడుతుంది.

## మిరియాలతో సులువుగా బరువు తగ్గొచ్చు తెలుసా..?

దైనందన జీవితంలో పలు రోగాల బారిన పడటం పరిపాటిగా మారింది. అయితే.. చాలా రోగాలను తగ్గించుకునే దివ్య ఔషధాలు మన ఇంట్లోనే ఉంటాయన్న సంగతి తెలుసు. కానీ ఎవరూ కూడా వాటి ఉపయోగాల గురించి తెలుసుకోరు. అలాంటి దివ్య ఔషధాల్లో సుగంధ ద్రవ్యాలు మిరియాలు కూడా ఒకటి. భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి మిరియాలను వంటింటి దినుసులుగా ఉపయోగిస్తున్నారు. దీంతోపాటు ఆయుర్వేదంలో కూడా మిరియాలను ఉపయోగిస్తారు. మిరియాలు వంటలకు చక్కని రుచి తీసుకువస్తాయి. కొన్నిచోట్ల కారం పొడికి బదులుగా మిరియాలను కూడా ఉపయోగిస్తుంటారు.అయితే మిరియాలలో అనేక అద్భుత ఔషధ గుణాలు దాగి ఉన్నాయని.. వాటితో పలు రోగాలను, సమస్యలకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మిరియాలతో బరువు తగ్గడం నుంచి జలుబు, దగ్గు, జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చని పేర్కొంటున్నారు. ముఖ్యంగా మిరియాలను రోజూ తీసుకోవడం ద్వారా అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మిరియాలతో ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. మిరియాలలో కొవ్వును కరిగించే గుణాలున్నాయి. నాలుగైదు మిరియాలను తీసుకుని.. వాటిని తమలపాకుల్లో పెట్టుకుని నిత్యం నమిలి మింగితే అధిక బరువు త్వరగా తగ్గవచ్చని సూచిస్తున్నారు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, కొంచెం తేనె, ఒక టీస్పూన్ మిరియాల పొడిని కలిపి నిత్యం ఉదయాన్నే పరగడుపునే తాగితే అధిక బరువు తగ్గవచ్చని పేర్కొంటున్నారు. బ్లాక్ పెప్పర్ ఆయిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ప్రతిరోజూ ఒక గ్లాసు నీటిలో ఒక చుక్క బ్లాక్ పెప్పర్ ఆయిల్‌ను వేసి ఉదయాన్నే తాగితే.. శరీరంలోని మలినాలతోపాటు.. కొవ్వు కరిగుతుంది. దీంతో అధిక బరువును నియంత్రించవచ్చు.

## విటమిన్లు లోపిస్తే ...



చిన్న పనులకే అలసటగా అనిపిస్తుంటుంది. చూస్తుండగానే చర్మం పొడిబారుతుంది. ముఖం కళ తప్పుతుంది. నాలుగు మెట్లెక్కినా కీళ్ల నొప్పులొస్తుంటాయి. ఇవన్నీ చిన్న విషయాలనుకుంటాం. కానీ... కాదు! మన శరీరానికి తగినంతగా విటమిన్లు అందడం లేదనడానికి ఇవి సంకేతాలు. సాధారణంగా మన శరీరం ఎప్పటికప్పుడు ఎ, బి 12, డి విటమిన్లు నిల్వ చేసుకుంటూ ఉంటుంది. అయితే ఆ నిల్వ ఏ కాస్త తగ్గినా ఇబ్బందులు మొదలవుతాయి. ఇవే క్రమంగా పెద్ద సమస్యలుగా మారతాయి. అలాకాకూడదంటే మనం తీసుకునే ఆహారంలో విటమిన్లు సమృద్ధిగా ఉండేలా చూడాలి. గర్భిణుల్లో విటమిన్–సి లోపం ఉంటే పుట్టబోయే పాపాయి మెదడు పనితీరుపై 15 శాతం ప్రభావం చూపిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రోగనిరోధక శక్తి పెరగాలన్నా, చర్మం, చిగుళ్లూ, పళ్లూ, ఎముకలూ ఆరోగ్యంగా ఉండాలన్నా ఈ పోషకం ఎంతో అవసరం. ఇక చిరాకూ, కోపం ఎక్కువవుతున్నా శరీరంలో విటమిన్–సి తగ్గిందని తెలుసుకోవాలి. కీళ్లూ, కండరాల నొప్పులూ, జుట్టు పొడిబారడం వంటి సమస్యలు నివారించాలంటే ఈ పోషకాన్ని సరిపడా తీసుకోవడమే పరిష్కారం. దానికి నిమ్మజాతి పండ్లు, ద్రాక్ష, జామ, స్ట్రాబెర్రీ, క్యాప్సికం, బ్రకోలీ, పాలకూర, టమాటాలూ, బంగాళాదుంపలూ, కీరదోస, ఉసిరి తినాలి.

## మల్టీ విటమిన్స్ పనితీరుపై సంచలన సర్వే



సంపూర్ణ ఆరోగ్యం కోసం విటమిన్, మినరల్స్ వంటి డైటరీ సప్లిమెంట్స్ తీసుకుంటే మేలు కంటే కొన్ని సందర్భాల్లో కీడే అధికమని తాజా అధ్యయనం హెచ్చరించింది. డైటరీ సప్లిమెంట్స్ గుండెకు సహా శరీరానికి మేలు చేయకపోగా కొన్ని సందర్భాల్లో ప్రమాదకరమని అనాల్స్ ఆఫ్ ఇంటర్నర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం స్పష్టం చేసింది. కాల్షియం, విటమిన్ డీతో కూడిన సప్లిమెంట్లు స్ట్రోక్ ముప్పును పెంచుతాయని ఈ అధ్యయనం బాంబు పేల్చింది. కాల్షియం, విటమిన్ డీలతో నేరుగా ఎదురయ్యే అనారోగ్య ముప్పులు, ప్రయోజనాలపై ఇంతవరకూ సాధికారిక ఆధారాలు ఏమీ లభ్యం కాలేదని నిపుణులు చెబుతున్నారు. గుండె జబ్బుల ప్రభావాన్ని నిరోధించడంలో మల్టీవిటమన్లు, మినరల్స్, ఇతర హెల్త్ సప్లిమెంట్లు నిర్ధిష్టంగా దోహదపడ్డాయనేందుకు తమకు ఎలాంటి కొలమానాలు లభించలేదని వెల్లడైందని అధ్యయన రచయిత వెస్ట్ వర్జీనియా వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సఫీ యూ ఖాన్ పేర్కొన్నారు.

## దివ్య ఔషధం.. మీ కాళ్లల్లో!




'రోజూ కాసేపు నడవండి'.. డాక్టర్లు తరచుగా ఈ మాట చెబుతూనే ఉంటారు. అయినా వింటేగా? 'ఆ.. నడిస్తే ఎంత? నడవకపోతే ఎంత?' అని అనుకునేవారు కొందరైతే.. సమయం లేదనో, బద్ధకంతోనో ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటూ పోయేవారు మరికొందరు. నిజానికి నడక ఓ దివ్య ఔషధం! వ్యాయామాల్లో ఇంత తేలికైంది మరోటి లేదు. ఎలాంటి వ్యాయామమైనా ఆరోగ్యాన్ని పెంపొందించేదే కావొచ్చు గానీ నడకతో ప్రత్యేకంగా లభించే ప్రయోజనాలూ ఉన్నాయి. బరువు పెరగటాన్ని ప్రోత్సహించే జన్యువుల ప్రభావాలను నడక తిప్పికొడుతుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనంలో తేలిన విషయమిది. ఊబకాయాన్ని ప్రేరేపించే 32 రకాల జన్యువుల పనితీరును పరిశీలించగా.. రోజుకు సుమారు గంట సేపు నడిచిన వారిలో వీటి ప్రభావాలు సగానికి సగం తగ్గుతుండటం విశేషం. నడకతో తీపి పదార్థాల మీదికి మనసు మళ్లటమూ తగ్గుతుంది. పదిహేను నిమిషాలు నడిచినా చాలు. చాక్లెట్లు తినాలనే కోరిక తగ్గుముఖం పడుతున్నట్టు, ఒత్తిడిలో ఉన్నప్పుడు చాక్లెట్లు తినటమూ తగ్గుతున్నట్టు ఎక్సెటర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు గుర్తించారు. ఇది ఒక్క చాక్లెట్లకే పరిమితం కావటం లేదు. ఇతరత్రా తీపి పదార్థాలను తినాలనే కోరికా తగ్గుతోంది. ఎలాంటి శారీరక శ్రమ అయినా రొమ్ము క్యాన్సర్ ముప్పు తగ్గటానికి తోడ్పడేదే. ఒక్క నడకతోనూ ఇది సాధ్యమవుతున్నట్టు అమెరికన్ క్యాన్సర్ సొసైటీ అధ్యయనం పేర్కొంటోంది. వారానికి 7 గంటలు, అంతకన్నా ఎక్కువసేపు నడిచిన స్త్రీలలో రొమ్ముక్యాన్సర్ ముప్పు 14% వరకు తగ్గుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అధిక బరువు, హార్మోన్ మాత్రలు వేసుకోవటం వంటి రొమ్ముక్యాన్సర్ ముప్పు కారకాలు గలవారికీ ఇలాంటి రక్షణ లభిస్తుండటం గమనార్హం.

కీళ్లవాపుతో తలెత్తే నొప్పులు తగ్గటానికి నడక దోహదం చేస్తున్నట్టు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాదు, సమస్య అంతవరకూ రాకుండానూ కాపాడుతుంది. వారానికి ఐదారు కిలోమీటర్లు నడవటం కీళ్లవాపు నివారణకూ తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. నడవటం వల్ల కీళ్లు.. ముఖ్యంగా ఎక్కువగా అరిగిపోయే అవకాశమున్న మోకీళ్లు, తుంటి కీళ్లు, వాటి చుట్టూ ఉండే కండరాలు బలోపేతమవుతాయి. కీళ్లు ఒరుసుకుపోవటం తగ్గి, కదలికలు సాఫీగా సాగుతాయి. ఇవన్నీ కీళ్ల నొప్పుల బారినపడకుండా చూసేవే.

నడకతో రోగనిరోధకశక్తి సైతం పుంజుకుంటుంది. వారానికి ఒకసారి, అంతకన్నా తక్కువ వ్యాయామం చేసినవారితో పోలిస్తే.. రోజుకు కనీసం 20 నిమిషాల సేపు (వారంలో ఐదు రోజుల పాటు) నడిచిన వారికి జలుబు, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పు 43% తక్కువగా ఉంటున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ జబ్బులు వచ్చినా లక్షణాల తీవ్రత తక్కువని, త్వరగానూ కోలుకుంటున్నారని వివరిస్తున్నాయి.

## పాలతోనూ చర్మసంరక్షణ!



పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయనేది అందరికీ తెలిసిందే. వాటిని అప్పుడప్పుడూ చర్మ సంరక్షణకూ ఉపయోగించవచ్చు. మెరిసే మేనిఛాయ మన సొంతం అవుతుంది. చాలామంది మహిళలు ఎండలోకి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోరు. ఎండ పడినచోట చర్మం కమిలిపోయి నల్లగా, ఎర్రగా మారుతుంది. ఈ సమస్యకు పాల మాస్క్‌ని వేసుకుంటే సరిపోతుంది. ముందుగా శుభ్రమైన తెల్లటి, పల్చటి కాటన్ వస్త్రాన్ని పాలల్లో ముంచాలి. ఆ వస్త్రాన్ని ముఖంపై పరిచి, ఐదు నిమిషాలు అదిమిపెట్టాలి. చర్మం శుభ్రపడటమే కాదు, కొంతవరకూ చర్మం నునుపుగా అవుతుంది బొప్పాయి ముక్కలు, పాలు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. ఇరవై నిమిషాల తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై పేరుకున్న మురికి తొలగిపోవడమే కాకుండా చర్మం కాంతివంతంగా మారుతుంది. పాలతో ముఖానికి వేసుకున్న అలంకరణనూ తొలగించొచ్చు. పాలలో దూది ఉండను ముంచి, ముఖాన్ని శుభ్రంగా తుడవాలి. అలంకరణతోపాటు, చర్మంలోని మలినాలూ పోతాయి.

## క్యారెట్ రసంతో మేలెంతో..



వంటల్లో క్యారెట్ వాడటం, అప్పుడప్పుడూ పచ్చిగా తినడం మాత్రమే కాదు, రోజూ గ్లాసు రసం తాగితే ప్రయోజనాలెన్నో ఉన్నాయి అంటున్నారు పోషకాహార నిపుణులు. క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఎక్కువ. ఇది శరీరంలోకి వెళ్లిన తరువాత విటమిన్–ఎగా మారుతుంది. ఈ రసం తాగడం వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో కెరోటినాయిడ్లు అధికం. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేసి, శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తాయి. శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఒత్తిడిని తగ్గించి, జీవక్రియలు సాఫీగా జరిగేలా చూస్తాయి. క్యారెట్‌లోని పోషకాలకు క్యాన్సర్ కణాలతో పోరాడేశక్తి ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ రసం తాగడం వల్ల ముఖంపై ముడతలు తగ్గుముఖం పడతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇందులోని విటమిన్–సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం, మలబద్ధకం సమస్యలు ఉన్నవారు రోజూ గ్లాసు క్యారెట్ రసం తాగితే, జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. ఇందులోని పీచు మలబద్ధకాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలన్నా, జీవక్రియలను మెరుగుపరుచుకోవాలనుకున్నా, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపాలనుకున్నా... రోజూ గ్లాసు క్యారెట్ రసం తాగితే చాలు. త్వరగా ఆకలి కూడా వేయదు. క్యారెట్‌లోని పొటాషియం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. థైరాయిడ్, అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు ఈ రసం రోజూ తాగితే మంచిది.

## స్మోకింగ్, డ్రింకింగ్ మానేయాలా..?


## రోజూ పచ్చదనంలో గడపండి..!



మద్యపానం, ధూమపానంతోపాటు జంక్‌ఫుడ్ అధికంగా తినడం కూడా ఓ వ్యసనమేనని సైంటిస్టులు ఇది వరకే చెప్పారు. అయితే ఈ అలవాట్లను ఎవరూ అంత త్వరగా మానలేరు. ఎంత వద్దనుకున్నా వాటిని తీసుకుంటూనే ఉంటారు. అయితే అలాంటి వారు నిత్యం పచ్చని ప్రకృతి వాతావరణంలో కొంత సేపు గడిపితే ఆ అలవాట్ల నుంచి శాశ్వతంగా విముక్తి పొందవచ్చని సైంటిస్టులు చేపట్టిన తాజా అధ్యయనాల్లో వెల్లడైంది. నిత్యం మద్యం సేవించేవారు, పొగ అధికంగా తాగేవారు, జంక్‌ఫుడ్ ఎక్కువగా తినేవారు ఆయా అలవాట్ల నుంచి బయటపడాలంటే.. నిత్యం పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంత సేపు గడిపితే చాలని సైంటిస్టులు చెబుతున్నారు.

ఈ మేరకు.. నేచురల్ ఎన్విరాన్‌మెంట్స్ అండ్ కార్వింగ్: ది మెడియేటింగ్ రోల్ ఆఫ్ నెగెటివ్ అఫెక్ట్.. అనే ఓ అధ్యయనంలో సైంటిస్టులు వివరాలను వెల్లడించారు. పచ్చని ప్రకృతిలో నిత్యం గడపడం వల్ల చెడు అలవాట్ల వైపు ఎవరూ ఆకర్షితులు కారని, వాటివైపు చూడడం మానేస్తారని సైంటిస్టులు చెబుతున్నారు. దీని వల్ల ఆయా వ్యసనాల నుంచి సులభంగా బయట పడవచ్చని వారు అంటున్నారు. కనుక ఎవరైనా సరే.. నిత్యం కొద్ది సేపు పచ్చని ప్రకృతిలో గడిపితే చెడు అలవాట్ల బారి నుంచి తప్పించుకోవచ్చని సైంటిస్టులు సూచిస్తున్నారు.

## అందానికి ఆరెంజ్‌తొక్కలు



ఆరెంజ్ తొక్కలను బయట పడేయడం కన్నా.. వాటిని ఎర్రటి ఎండలో బాగా ఆరబెట్టి.. పొడికొట్టుకుని.. ఆ ఎండుచెక్కల పౌడర్‌తో.. ఎంచక్కా ఫేస్‌ప్యాక్‌లు వేసుకోండి.. ఆరెంజ్ తొక్కల్ని ఎండలో బాగా ఎండబెట్టి పౌడర్ కొట్టుకోవాలి. దీన్ని గాలి చొరబడని కంటైనర్‌లో పెట్టుకుని నాలుగైదు నెలలు వాడుకోవచ్చు. ముఖానికి ఫేస్‌ప్యాక్‌లు వేసుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఒక టేబుల్ స్పూన్ ఆరెంజ్ తొక్క పౌడర్, రెండు టేబుల్ స్పూన్ల పెరుగును మిక్స్ చేసి ముఖానికి వేసుకుని... ఇరవై నిమిషాలయాక శుభ్రం చేసుకోవచ్చు.

ఒక టేబుల్ స్పూన్ ఆరెంజ్ పౌడర్, కాస్త పసుపు, ఒక టేబుల్ స్పూన్ తేనే కలిపి పేస్ట్‌లాగ చేసుకోవాలి. దీన్ని ముఖానికి, మెడకు పూస్తే చక్కటి ఫలితం కనిపిస్తుంది. పది నిమిషాల తర్వాత ఫేస్‌క్లీనర్ లేదంటే రోజ్ వాటర్‌తో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి.ఒక టేబుల్ స్పూన్ ఆరంజ్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ గంధం చెక్కల పౌడర్, మరో స్పూన్ వాల్‌నట్ పౌడర్ కలపాలి. అందులోకి రెండు మూడు చుక్కల నిమ్మరసం, రెండు స్పూన్ల రోజ్ వాటర్‌లతో కలిపి మిక్స్ చేయాలి. దీన్ని తరచూ వాడితే ముఖ చర్మ సౌందర్యం పెరుగుతుంది. ఒక టేబుల్ స్పూన్ ఆరంజ్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ ముల్తానీ మట్టి, కొన్ని చుక్కల రోజ్ వాటర్ కలిపితే పేస్ట్ తయారవుతుంది. ఈ పేస్ట్ జిడ్డును తొలగించి.. అతుక్కున్న ధూళిక ణాలను వదలగొడుతుంది. బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ సమస్య కూడా తగ్గుతుంది.


## గుడ్లు, చేపతో బరువు తగ్గొచ్చు!

నేటి జీవనశైలితో ఎక్కువ గంటలు కూర్చుని పనిచేయడం వల్ల బరువు పెరుగుతున్నారు. చదువుకునే పిల్లల్లో తీవ్రమైన ఒత్తిడి, వ్యాయామం లేకపోవడం, సమతులాహారం తీసుకోకపోవడం బరువు పెరగడానికి కారణమవుతోంది. దీనివల్ల ముఖ్యంగా యువతుల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడి, మరింత బరువు పెరిగే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల్లో బరువు తగ్గాలంటే వారంలో మూడురోజులు కోడిగుడ్లు, ఒకరోజు చేపలు తినాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. భోజనానికి ముందు నారింజ వంటి నిమ్మజాతి పండును సగం తీసుకుంటే బరువు తగ్గుతారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలంటే వారంలో మూడు రోజులు కోడిగుడ్లు, ఒకరోజు చేపలు తినాలి. ఇవి బరువును తగ్గించేందుకు ఉపయోగపడతాయి. హడావుడిగా భోజనం చేయకూడదు. నెమ్మదిగా ఆహారాన్ని నమిలి తినాలి. కూరగాయలు, ఆకుకూరలు కలిపిన సలాడ్స్ తీసుకోవాలి. అలాగే తీసుకునే ఆహారంలో విటమిన్లు, పోషకాలుండేట్లు చూసుకోవాలి. మితంగా ఆహారాన్ని తీసుకోవాలి. తీసుకునే ఆహారం చిన్న ప్లేటులో తీసుకుంటే మంచిది. అల్పాహారాన్ని అసలు తీసుకోకపోవడమూ ఇబ్బందే. బ్రేక్‌ఫాస్ట్ సమయానికి తీసుకోవాలి. మధ్యాహ్న భోజనానికి గంట ముందు అల్పాహారాన్ని తీసుకుంటే ఫాట్ చేరడం ద్వారా బరువు పెరుగుతారు. పాల ఉత్పత్తులు తీసుకోవాలి.

## నువ్వులతో ఆరోగ్యం

నువ్వుల్లోని అమైనో ఆమ్లాలు, మెగ్నీషియం, మాంసకృత్తులు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగ పడతాయి. నువ్వులు వాడకం వల్ల రక్తపోటు, చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అనీమియా వంటి రక్త సంబంధిత సమస్యలకు నల్ల నువ్వుల వినియోగం చక్కని పరిష్కారం. నువ్వుల్లోని 'సేసామిన్' అనే యాంటీ ఆక్సిడెంట్ కండరాల నొప్పులు, వాపుల నివారణకు, హృదయ సంబంధిత అనారోగ్యాల నివారణకు దోహద పడుతుంది. నువ్వుల్లోని మోనో సాచురేటేడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. నువ్వుల్లోని పీచు మలబద్ధకంతో సహా అన్ని రకాల జీర్ణ సమస్యలను తొలగిస్తుంది. నువ్వుల్లో ఎముకలు, కీళ్ళ పని తీరు మెరుగు పరచే ఔషధ గుణాలున్నాయి. కాపర్, జింక్, కాల్షియం వంటి పోషకాలు ఎముకలు గుల్లబారటం మొదలు పలు సమస్యలు రాకుండా చూస్తాయి. నువ్వుల వినియోగంతో ఆస్తమా తదితర శ్వాసకోస సమస్యలు ఉపశమిస్తాయి. నువ్వుల నూనె రాసిన చర్మం ఎంతో మృదువుగా ఉంటుంది. రోజూ కొద్దిగా నువ్వుల నూనెను ముఖానికి రాసి మసాజ్ చేసుకుని ఆరిన తర్వాత గోరు వెచ్చని నీటితో కడుక్కుంటే సాగి వేళ్ళాడుతున్న చర్మం బిగుతుగా మారి కాంతులీనుతుంది. పగిలిన కాలి మడమలకు వరుసగా రెండు, మూడు రోజులు కాస్త నువ్వుల నూనె రాసుకుని సాక్సులు వేసుకుంటే చెప్పలేనంత మెరుగుదల కనిపిస్తుంది.

# సినిమా



## ముందురోజే 'హరి హర వీరమల్లు' పెంచిన టికెట్ ధరలు!

అమరావతి: పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకులు. నిధి అగర్వాల్ కథానాయిక. ఏఎం రత్నం నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా టికెట్ ధరలను పెంచుకునేందుకు అనుమతి ఇస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సినిమా విడుదలైన మొదటి రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాత ప్రభుత్వాన్ని కోరగా, కేవలం మొదటి 10 రోజులకే రేట్లు పెంచడానికి ప్రభుత్వం అవకాశమిచ్చింది. అంటే జులై 24 నుంచి ఆగస్టు 2 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో లోయర్ క్లాస్‌పై రూ.100 (జీఎస్టీతో కలిపి) అప్పర్ క్లాస్‌పై రూ.150 (జీఎస్టీతో కలిపి) పెంచుకునే వెసులుబాటు కల్పించగా, మల్టీప్లెక్స్‌లో రూ.200 (జీఎస్టీతో కలిపి) వరకు పెంచేందుకు అనుమతి ఇచ్చింది. అలాగే విడుదలకు ముందు రోజైన జులై 23న (బుధవారం) రాత్రి 9గంటల పెయిడ్ ప్రీమియర్‌కు కూడా పచ్చజెండా ఊపింది. ఈ టికెట్ ధర రూ.600 (జీఎస్టీ అదనం) నిర్ణయించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో మాత్రమే ఈ షోకు అనుమతి ఉంది. సినిమా విడుదల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో పాటు, పోలీస్‌శాఖకు కూడా మార్గనిర్దేశం చేసింది. మరోవైపు తెలంగాణలో టికెట్ ధరలను పెంచాలని కోరుతూ నిర్మాత ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. దీనిపైనా త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న సినిమా కావడంతో అనుమతి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. బెనిఫిట్ షోల విషయంలోనూ స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున 4గంటల షోతో పాటు, విడుదలకు (%ష్టుతీఱ ష్టుతీఘ జవవతీఝ ఘ్రీశ్రీబ తీవశ్రీముంవ ఞ్వ%) ఒకరోజు ముందు ఇక్కడ కూడా షో వేసే అవకాశం ఉంది.


## 'సన్ ఆఫ్ సర్దార్2' విడుదల వాయిదా.. కొత్త తేదీ ఇదే




ఇంటర్నెట్‌డెస్క్: తెలుగులో విజయవంతమైన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా వచ్చిన 'సన్ ఆఫ్ సర్దార్' బాలీవుడ్‌లో ఘన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా వస్తున్న తాజా చిత్రమే 'సన్ ఆఫ్ సర్దార్ 2' అజయ్ దేవగణ్ మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల ఈ మూవీ విడుదల వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఒక వారం ఆలస్యంగా ఆగస్టు 1న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. విజయ్ కుమార్ అరోరా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో పాటు, పాటలు కూడా ప్రేక్షకులను విశేషంగా అలరిస్తున్నాయి.

## హిందీలో 'సామ్రాజ్య' పేరుతో రాబోతున్న విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని కొన్ని రోజులుగా రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రూమర్స్‌కి చెక్ పెడుతూ హిందీలో విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను హిందీలో కూడా జూలై 31న విడుదల చేయబోతుండగా.. టైటిల్ మాత్రం ఛేంజ్ చేశారు. కింగ్‌డమ్‌కి బదులుగా ఈ చిత్రం సామ్రాజ్య పేరుతో హిందీలో విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌ను పంచుకుంది. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు.





## నా కలలు తనవిగా భావిస్తాడు.. విజయ్ దేవరకొండపై తమ్ముడు పోస్ట్

ఇంటర్నెట్ డెస్క్: విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తోన్న సినిమా 'కింగ్డమ్' ఇటీవల ఈ చిత్రం నుంచి 'అన్నా అంటేనే..' పాట విడుదలైన విషయం తెలిసిందే. అన్నదమ్ముల అనుబంధాన్ని చూపేలా ఉన్న ఆ పాట విని తాను భావోద్వేగానికి గురైనట్లు విజయ్‌దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ పోస్ట్ పెట్టారు. వారిద్దరి చిన్నప్పటి ఫొటోలతో చేసిన వీడియోను పంచుకున్నారు. "ఈ పాట విని ఎమోషనల్ అయ్యాను. నాకెప్పుడు కష్టం వచ్చినా విజయ్ నాకోసం ముందుంటాడు. నా కలలను తనవిగా భావిస్తాడు. మన తోబుట్టువులు బయటకు కనిపించకుండానే మనపై ఎంత ప్రేమ చూపిస్తారో నాకు మా అన్నను చూసే అర్థమైంది. మన నుంచి ఏమీ ఆశించకుండానే ఎంతో ప్రేమ చూపిస్తారు. బహుశా ఈ పాట మా ఇద్దరి కోసమే రాసి ఉంటారు. అన్న అంటే నీలా ఉండాలి" అంటూ విజయ్ దేవరకొండను ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. తాజాగా 'కింగ్డమ్' నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ విజయ్ దేవరకొండపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "విజయ్ 'అర్జున్ రెడ్డి'లో ఒకలా కనిపించారు. 'గీత గోవిందం'లో మరోలా కనిపించారు. ఈ రెండు సినిమాల తర్వాత అతడు తన నటనకు తగిన సినిమాలు చేయలేదని అలాంటి కథలు రాలేదని ప్రేక్షకుల్లో కంప్లైంట్ ఉంది. 'కింగ్డమ్'తో అది పోతుంది. విజయ్‌కు ఈ సినిమా సరిగ్గా సరిపోతుంది" అని అన్నారు. దీంతో 'కింగ్డమ్'పై అంచనాలు నెలకొన్నాయి.

# కూటమి భేటీలకు మేమిక దూరం

న్యూఢిల్లీ

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల ముందు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి భారీ షాక్ తగిలింది. ఈ నెల 21 నుంచి మొదలయ్యే వర్షాకాల సమావేశాల్లో మోదీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఇండియా పక్షాలు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ భేటీకి, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే శనివారం ఏర్పాటు చేసిన భేటీకి దూరంగా ఉండనున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది.

"ఇండియా కూటమి నుంచి బయటకు వచ్చామని మా పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ కూటమి కేవలం గత లోక్‌సభ ఎన్నికల దాకానేనని కూడా ఆయన అప్పుడే చెప్పారు. కనుక ఇండియా కూటమిలో ఆప్ ఇంకెంత మాత్రమూ భాగం కాదు. టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు మాకు మద్దతిస్తున్నందున పార్లమెంటులో వారితో అంశాలవారీగా సమన్వయాన్ని కొనసాగిస్తాం' అని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ తెలిపారు. బిహార్, యూపీ, పూర్వాంచల్‌లో బుల్డోజర్ రాజ్యం, ఢిల్లీలో పేదల ఇళ్ల కూల్చివేతలపై కేంద్రాన్ని ఆప్ నిలదీస్తుందన్నారు.

**కూటమి బలహీనం**

గత లోక్‌సభ ఎన్నికల అనంతరం హరియాణా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుంటుందని భావించినా సీట్ల పంపకాల్లో విభేదాలతో అది జరగలేదు. ఆ తర్వాత పంజాబ్, గుజరాత్ ఉప ఎన్నికల్లో కూడా ఆప్ ఒంటరిగానే పోటీ చేసింది. గుజరాత్‌లో విశావదర్ ఉప ఎన్నికల్లో ఆప్ విజ యం తర్వాత కేజ్రీ వాల్ మాట్లాడుతూ, ఇండియా కూటమి కేవలం గతేడాది లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించినది మాత్రమే నన్నారు. "ప్రస్తుతం కాంగ్రెస్‌తో పొత్తు లేదు. బిహార్ సహా అన్ని ఎన్నికల్లోనూ ఆప్ ఒంటరిగా పోటీ చేస్తుంది" అని ప్రకటించారు. దానిపై పార్టీ తాజాగా మరింత స్పష్టత ఇచ్చింది. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో విపక్షాల స్వరం నానాటికీ మరింత బలహీనపడుతోందనే అభిప్రాయం వినిపిస్తోంది. ఆప్‌కు ప్రస్తుతం లోక్‌సభలో 3, రాజ్యసభలో 8 మంది ఎంపీలున్నారు. ఇండియా కూటమి నుంచి ఆ పార్టీ బయటకు రావడం విపక్ష ఐక్యతకు పెద్ద దెబ్బే కానుంది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా జోక్యం, మనపై ఆ దేశ సుంకాలు, బిహార్‌లో ఈసీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి పలు అంశాలపై వర్షాకాల సమావేశాల్లో కేంద్రాన్ని ఇరుకున పెట్టాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇలాంటి సమయంలో కీలక బిల్లులపై ఓటింగ్ జరిగే పక్షంలో ఆప్ లేకపోవడం ఇండియా కూటమికి సంఖ్యాపరంగా ఇబ్బందిగా మారనుంది.

# అమెరికా కల చెదురుతోంది..!

ముదురు పాకాన పడుతున్న అమెరికా వీసా సంక్షోభం భారతీయ విద్యార్థుల పాలిట పిడుగుపాటుగా మారుతోంది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన నాటినుంచీ విద్యార్థి వీసాలపై నానారకాల ఆంక్షలు విధిస్తుండటంతో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలోకి అన్న చందంగా తయారవుతోంది. దాంతో పై చదువుల నిమిత్తం అగ్ర రాజ్యానికి వెళ్లే మనవాళ్ల సంఖ్యలో ఈ ఏడాది ఏకంగా 70 నుంచి 80 శాతం తగ్గుదల నమోదైందని హైదరాబాద్‌కు చెందిన పలు ఎడ్యుకేషన్ కన్సల్టెంట్లు ఆందోళన వెలిబుచ్చారు.

వీసా అపాయింట్‌మెంట్లను ఉన్నట్టుండి ఫ్రీజ్ చేయడం, వీసా దరఖాస్తుల తిరస్కరణల సంఖ్య విపరీతంగా పెరిగిపోతుండటం వంటివి కూడా ఇందుకు కారణంగా నిలుస్తున్నట్టు వారు వివరించారు. "మామూలుగానైతే ఏటా ఈ సమయానికల్లా విద్యార్థులు వీసా ఇంటర్వ్యూలు పూర్తి చేసుకుని, అమెరికా వెళ్లే ఏర్పాట్లలో తలమునకలుగా ఉంటారు. ఈసారి మాత్రం మేమింకా వీసా స్లాట్లు అందుబాటులోకి వచ్చాయా అని రోజూ ఎంబసీ పోర్టల్‌ను చెక్ చేసుకునే దశలోనే ఉన్నాం! ఇంత దారుణ గత కొన్నేళ్లలో ఎన్నడూ లేదు" అంటూ వాపోయారు.

ఇది చాలదన్నట్టు ఈసారి వీసా స్లాట్లను అమెరికా ఎంబసీలు దశలవారీగా విడుదల చేస్తున్నాయి. చెప్పా పెట్టకుండా ఉన్నట్టుండి కొత్త నిబంధనలు తెచ్చేస్తున్నాయి. ఇలాంటి ఆకస్మిక నిర్ణయాలు మొత్తం వీసా ప్రక్రియపై విద్యార్థుల్లో టెన్షన్ పెంచేస్తున్నాయి. అంతేకాదు. ఎలాగోలా వీసా స్లాట్లు బుక్కయినా, స్లాట్ దొరికిందంటూ విద్యార్థులకు కన్ఫర్మేషన్ రావడం లేదు. కొత్తగా అప్‌డేట్ చేసిన స్లాట్ సిస్టంను ఎంబసీలు ప్రయోగాత్మకంగా పరిశీలిస్తుండటమే ఇందుకు కారణం కావచ్చని కన్సల్టెంట్లు అంటున్నారు. కానీ ఈ పరిణామం విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి లోను చేస్తోంది. "మరికొద్ది రోజుల్లో గనక వీసా స్లాట్లను విడుదల చేయకపోతే వేలాది మంది భారత విద్యార్థుల అమెరికా చదువుల కల కల్లగా మిగిలిపోనుంది. వాళ్లు తీవ్ర ఆందోళనతో రోజూ ఫోన్ల మీద ఫోన్లు చేస్తున్నారు" అని ఓ కన్సల్టెంటు ఆవేదన వెలిబుచ్చారు. హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ మాత్రం వీసా స్లాట్ల ప్రక్రియ పునఃప్రారంభమైందని, అపాయింట్‌మెంట్ల కోసం విద్యార్థులు తరచూ వెబ్‌సైట్లో చూస్తుండాలని సూచించారు. గతేడాది రికార్డు స్థాయిలో ఏకంగా 3.3 లక్షల మందికి పైగా భారత విద్యార్థులు పై చదువుల నిమిత్తం అమెరికా వెళ్లారు. ఈ విషయంలో చైనాను అధిగమించి భారత్ తొలి స్థానంలో నిలిచింది కూడా! కానీ ట్రంప్ రాకతో పరిస్థితులు పూర్తిగా తారుమారయ్యాయి. 2024 జనవరి నాటికి 11.6 లక్షలకు పైగా భారత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నట్టు విదేశాంగ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. యూరప్ దేశాలకు వెళ్తున్న మన విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది.

**ఇతర దేశాలే ముద్దు**

అమెరికా వీసా కోసం అష్టకష్టాలు పడేకంటే ఇతర దేశాలను చూసుకోవడమే మేలని భారత విద్యార్థుల్లో అత్యధికులు భావిస్తున్నారు. "అమెరికా కలలను నిజం చేసుకునే ప్రయత్నంలో ఇప్పటికే ఏడాది వృథా చేసుకున్నా. ఇంకా దానిమీదే ఆశలు పెట్టుకుని మరో ఏడాది కూడా కోల్పోవడానికి సిద్ధంగా లేను. నాలాంటి ఎంతోమంది విద్యార్థుల అమెరికా కలలకు నా ఉద్దేశంలోనైతే ముగింపు కార్డు పడ్డట్టే" అని 23 ఏళ్ల ఓ ఆశావహ విద్యార్థి చెప్పుకొచ్చాడు. ఇప్పుడతను ఆటోమోటివ్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ చేసేందుకు జర్మనీ వెళ్లే ప్రయత్నంలో ఉన్నాడు.

**214(బి)తోనే సమస్య!**

గత మార్చిలోనే వీసా స్లాట్లు బుక్ చేసుకుని ఎట్టకేలకు ఇంటర్వ్యూ దాకా వెళ్తున్న భారత విద్యార్థుల్లో అత్యధికులకు ఎంబసీ నుంచి మొండిచెయ్యే ఎదురవుతోంది! ఈ పరిణామంపై కన్సల్టెంట్లే విస్తుపోతున్నారు. మంచి అకడమిక్, సోషల్ మీడియా రికార్డు తదితరాలుండి, గతేడాది దాకా అనాయాసంగా వీసాలు లభించిన ప్రొఫైళ్లను ఈసారి నిర్ద్వంద్వంగా తిరస్కరించేస్తున్నారు. అమెరికా ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్‌లోని 214(బి) సెక్షనే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. చదువు పూర్తయ్యాక మాతృదేశానికి కచ్చితంగా తిరిగి వెళ్తామన్న నమ్మకాన్ని ఎంబసీ అధికారులకు మనవాళ్లు కల్పించలేకపోతున్నారు. "ఈ నిబంధనలు కొత్తవేమీ కాదు. ఏళ్లుగా ఉన్నవే. కానీ వాటిని ఈ ఏడాదే తొలిసారి అమలు చేస్తున్నారు" అని డాలస్‌లో ఇమిగ్రేషన్ కన్సల్టింగ్ సంస్థ నడుపుతున్న రవి లోతుమల్ల వివరించారు.

# అడుగు దూరంలో ట్రేడ్ డీల్

%భారత్–యూఎస్ వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అడుగు దూరంలోనే ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వైట్‌హౌజ్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. భారత్‌తో ఒప్పందానికి తాము చాలా దగ్గరగా ఉన్నామని చెప్పారు. బ్రాడ్ కాస్టర్ రియల్ అమెరికాస్ వాయిస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాబోయే వాణిజ్య ఒప్పందాల గురించి అడిగినప్పుడు భారత్‌తో ఒప్పందం త్వరలో కొలిక్కి వస్తుందని తెలిపారు. భారీ సుంకాలు అమల్లోకి రాకముందే ఒక ఒప్పందానికి రావాలనే లక్ష్యంతో భారత్, అమెరికా కొన్ని నెలలుగా తీవ్ర చర్చలు జరుపుతున్నాయి. విస్తృత వాణిజ్య విధానంలో భాగంగా ఏప్రిల్ 2న భారత వస్తువులపై 27 శాతం సుంకాలను ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలుత జులై 9 వరకు సుంకాలను నిలిపివేయగా, ఆ తర్వాత అమెరికా ఆగస్టు 1 వరకు గడువును పొడిగించింది.

**యూఎస్‌లో ప్రత్యేక బృందం**

ఈ ఒప్పందంపై చర్చల కోసం భారత ప్రతినిధి బృందం అమెరికాలో ఉందని భారత ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తెలిపింది. గత నెలలో భారత అధికారుల బృందం మరో దఫా చర్చల కోసం వాషింగ్టన్ పర్యటనను పొడిగించడంతో ఈ ఒప్పందంపై ప్రశ్నలు తలెతుతున్నాయి. అయితే ఈ డీల్‌పై ఇరు పక్షాలు ఆశావహంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా యూఎస్ ఉత్పత్తులు కొన్ని భారత మార్కెట్‌లోకి ప్రవేశించబోతున్నట్లు ట్రంప్ సంకేతాలిచ్చారు.

**ఇండోనేషియా తరహాలోనే?**



ఇండోనేషియాతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం తరహాలోనే భారత్‌తో ఒప్పందం ఉండవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అయితే, భారత్ డెడ్ లైన్ల ఆధారంగా మరిన్ని చర్చలు జరపదని, జాతీయ ప్రయోజనాలకు ఉపయోగపడే ఒప్పందాలను మాత్రమే చేసుకుంటుందని ఆయన ఇటీవల చెప్పారు. ఇప్పటివరకు ద్వైపాక్షిక వాణిజ్యం 190 బిలియన్ డాలర్లకు చేరుకోవడంతో అమెరికా భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ సంఖ్యను రెట్టింపు చేసి 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ట్రంప్, మోదీ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

# ఆ కాన్సెర్ట్‌తో లైఫ్ మారిపోయింది... లవర్‌తో అడ్డంగా దొరికిపోయిన భర్త

**ముంబై :** ఆటల పోటీలు జరుగుతున్నప్పుడు.. మ్యూజిక్ కాన్సర్ట్‌లు జరుగుతున్నప్పుడు మైమరిపోయే జంటల్ని చూపించడం సహజం. ఇలా చూపించినప్పుడు ఆ జంటలు సంతోషపడతాయి. కానీ ఒక్కో సారి అవి వారి జీవితాలను తలకిందులు చేస్తాయి. ఇలాంటిదే ఒకటి అమెరికాలోని మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో గిల్లెట్ స్టేడియంలో జరిగిన కోల్డ్‌ప్లే కన్సర్ట్ లో చోటు చేసుకుంది. కన్సర్ట్ సందర్భంగా స్టేడియం జంబోట్రాన్‌లో "కిస్ క్యామ్" సెగ్మెంట్ సమయంలో, ప్రేక్షకులలో ఉన్న జంటలపై కెమెరా ఫోకస్ చేస్తుంది. ఇలా ఓ జంటపై ఫోకస్ చేసింది. కోల్డ్‌ప్లే కాన్సర్ట్ జోరుగా సాగుతున్న సమయంలో వయసులో కాస్త పెద్దగా ఉన్న జంట మైమరిచి పోయి ఆస్వాదిస్తున్నారు. లైటింగ్ వేసేవాళ్లు..కెమెరామెన్ ఒక్క సారి ఆ జంటకు హైలెట్ చేశారు. తమను లైవ్ లో చూపిస్తున్నారని తెలియగానే ఆ లవర్ ఒక్క సారిగా కిందకు వంగి ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోయాడు. అక్కడే అసలు విషయం బయటపడింది. వారిద్దరూ భార్యా భర్తలు లేదా .. లవర్స్ కాదని.. ఇల్లీగల్ వ్యవహారంలో ఉన్న వాళ్లని గుర్తించారు.

## కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలే ముఖ్యం

మోతిహారీ (బిహార్)

పేదలు, సామాజికంగా అణగారిన వర్గాల పేరిట రాజకీయాలు చేసే కాంగ్రెస్, ఆర్జేడీలకు సొంత కుటుంబాలనే తప్ప ఇతర నేతలను పట్టించుకోని అహంకారమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో యూపీఏ కాలం నాటి ప్రతీకార రాజకీయాలకు తాము ముగింపు పలికామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి విరివిగా నిధులు కేటాయించడంతో మునుపెన్నడూ లేనంతగా ప్రగతిపథంలో ముందుకు పోతోందన్నారు. ఈ ఏడాది చివరలో ఎన్నికలు జరగనున్న బిహార్‌లో శుక్రవారం పర్యటించిన ప్రధాని రూ.7,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు చంపారణ్ జిల్లాలోని మోతిహారీలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉద్యోగాల పేరుతో పేదల భూములు లాక్కొన్న ఆర్జేడీ సంకెళ్లను రాష్ట్ర ప్రజలు తెంచుకున్నారని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్.. ఫిర్ ఏక్‌బార్ ఎన్డీయే సర్కార్' అనే కొత్త నినాదాన్ని ఇచ్చి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీల పాలనలో బిహార్ పేదలు పక్కాగృహాలకు నోచుకోలేదని, ఉన్న ఇళ్లకు వెల్ల వేసుకోవాలన్నా డబ్బుల కోసం కిడ్నాపులకు పాల్పడే దోపిడీ ముఠాల దృష్టిలో పడతామని భయపడేవారన్నారు. గత 11 ఏళ్లలో పీఎం ఆవాస్ యోజన కింద బిహార్‌లో 50 లక్షల ఇళ్లు కట్టినట్లు తెలిపారు. తూర్పు భారతం అభివృద్ధి చెందాలంటే 'వికసిత్ బిహార్' సాధించడం చాలా కీలకమని మోదీ అన్నారు.

**బెంగాల్‌లో టీఎంసీ 'గూండా ట్యాక్స్'**

బుజ్జగింపు రాజకీయాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం అన్ని హద్దులను దాటేసినట్లు ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ఓటుబ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను ప్రోత్సహించి బెంగాల్ ఆత్మగౌరవాన్ని, దేశ భద్రతను పణంగా పెడుతున్నారని విమర్శించారు. బెంగాల్‌లో పెట్టుబడులను టీఎంసీ 'గూండా ట్యాక్స్' అడ్డుకుంటోందని అన్నారు. శుక్రవారం రాష్ట్ర పర్యటనలో రూ.5,400 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశ్రామిక పట్టణం దుర్గాపూర్ సభలో మాట్లాడుతూ.. ముర్షిదాబాద్ లాంటి దాడులు జరిగేచోట, పోలీసులు పక్షపాత వైఖరి చూపేచోట పెట్టుబడిదారులు ఎలా వస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో భాజపాకు ఒక్క అవకాశమిస్తే పారిశ్రామికంగా దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు.

## ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీవల ఎమ్మెల్యేలు మొరపెట్టు కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటుపడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు. ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు వాళ్లిద్దరూ సిద్ధంగా ఉన్నారని విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు భాజపా ప్రయత్నాలు చేస్తోందని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వాదనను తోసిపుచ్చుతూ.. ఈ విధంగా స్పందించింది.

## మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ 'జాడ' కనిపెట్టేశారు!

**కరాచీ:** గ్లోబల్ టెర్రరిస్టు, భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు మసూద్ అజార్ తమ దేశంలో లేడని బుకాయిస్తు వస్తున్న పాకిస్తాన్ దొంగ బుద్ధి మరోసారి బయటపడింది. పాక్ చెబుతున్నది ఎంతమాత్రం నిజం కాదనే విషయాన్ని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు తేటతెల్లం చేశాయి. మసూద్ అజార్ పాక్‌లో ఉన్న విషయాన్ని భారత్ ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు పసిగట్టేశాయి. పీవోకే(పాక్ ఆక్రమిత కశ్మర్) పరిధిలో గిల్జిట్ బాలిస్తాన్ ప్రాంతంలో మసూద్ సంచరించిన విషయాన్ని తాజాగా వెల్లడించాయి. మసూద్ అజార్ కదలికల్ని అత్యంత దగ్గరగా నిశితంగా పరిశీలిస్తున్న భారత్ ఇంటెలిజెన్స్.. బహవల్పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో మసూద్ నివాస జాడలు ఉన్నట్లు తెలిపింది. ఇటీవల మసూజ్ అజాయర్ స్కర్ద్దూ, సద్‌పారా ఏరియాల్లో కనిపించిన విషయాన్ని కూడా ఇంటెలిజెన్స్ స్పష్టం చేసింది. అక్కడ ప్రధానంగా పలు ప్రైవేటు, గవర్నమెంట్ గెస్ట్ హౌస్‌ల్లో మసూద్ కనిపించాడు. కాగా, ఇటీవల ఆల్ అజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి బిల్వాల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ.. మసూద్ అజార్ తమ దేశంలో లేడంటూ చెప్పుకొచ్చారు. ఒకవేళ పాకి స్తాన్‌లో ఉన్నాడని భారత్ సమాచారం ఇస్తే తాము సంతోషంగా అతన్ని అరెస్ట్ చేస్తామ ని కూడా బుకాయించే యత్నం చేశారు. ఇప్పుడు పాకిస్తాన్‌లోనే అజార్ ఉన్నాడని భారత ఇంటెలిజెన్స్ స్పష్టం చేసిన తరుణంలో బిల్వాల భుట్టో ఏమంటాడో చూడాలి

**భారత్‌లో ఉగ్రదాడులకు సూత్రధారి**

భారత్‌లో ఇప్పటివరకూ జరుగుతూ వచ్చిన ఉగ్రదాడుల వెనుక మసూద్ అజార్‌ది కీలక పాత్ర. 2016లో పఠాన్‌కోట్‌లో ఎయిర్‌బేస్‌పై జరిగిన దాడితో పాటు 2019లో పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది భారత సైనికుల్ని పొట్టన పెట్టుకున్న ఘటనలో కూడా మసూద్ అజార్ 'పాత్ర ఉంది. ఆ నేపథ్యంలో భారత్ మోస్గ వాంటెడ్ ఉగ్రవాదిగా మసూద్ అజార్ ఉన్నాడు.

## 10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం మా బావను వెంటాడుతోంది

**ఇంటర్నెట్‌డెస్క్:** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావను (రాబర్ట్ వాద్రాను ఉద్దేశిస్తూ) వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీటు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. హరియాణాలోని శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.